విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 05 సెప్టెంబరు 2024   8 పేజీలు

వరద ముంపు ప్రాంతాల్లో
సీపీఐ బృందం పర్యటన

బాధితులను ఆదుకోవాలని రామకృష్ణ, దోనేపూడి డిమాండ్

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో బుధవారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆధ్వర్యంలో సీపీఐ బృందం పర్యటించింది. నందిగామ కుమ్మరిబజార్‌లో నీట మునిగిన పలు కుటుంబాలను పరామర్శించారు. వరదను జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో పర్యటించాలని, వరద బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా రూ.20 వేలు అందించాలని డిమాండ్ చేశారు. అధికారులు సమన్వయ లోపంతోనే వరద ఉధృతిని అంచనా వేయలేక ప్రజానీకం స్తంభించిందని అన్నారు. నిత్యావసర వస్తువులు, సర్టిఫికెట్లు పుస్తకాలు అన్నీ తడిసిపోయాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబానికి 50 కేజీల బియ్యం, -మిగతా 2 లో ...

రైతులను ఆదుకోండి

విశాలాంధ్ర-ఉయ్యూరు: బుడమేరు ముంపు రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య డిమాండ్ చేశారు. బుడమేరు ముంపు ప్రాంతాలైన కంకిపాడు, ఉంగుటూరు, ఉయ్యూరు మండలాల్లో గురువారం పి.జమలయ్య, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వెలగపూడి ఆజాద్‌లు పంటపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితుల నుద్దేశించి మాట్లాడుతూ బుడమేరు నీరు కొల్లేరులోకి ప్రవేశించేసించే దగ్గర రొయ్యలు, చేపల చెరువులుగా అక్రమంగా ఏర్పడటంతో పాటు, కొన్ని చోట్ల రియల్ ఎస్టేట్ వెంచర్లు వేయడంతో కట్ట పలు ప్రాంతాల్లో బలహీనంగా మారి, గండ్లు పడి పొలాలు, ఊళ్ళకు ఊళ్ళు ముంపునకు గురయ్యాయని అన్నారు. ఉప్పులూరు, మంతెన, తెన్నేరు, మారేడుమాక తరిగొప్పుల, బుతిమిల్లపాడు, వెంపాడు, వాంద్రపాడు జంద్యాల కంద్రిక, లంకపల్లి వింజనంపాడు, కొయ్యకురపాడులలో గతంలో -మిగతా 2 లో ...

చీకటిలోనూ ఏఐఎస్ఎఫ్ సహాయక చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ నగరంలోని అజిత్‌సింగ్‌నగర్ అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి పాయికాపురం పరిసరప్రాంతాల ప్రాంతాల వరకు చుట్టూ చిమ్మ చీకట్లను సైతం లెక్కచే యకుండా ఏఐఎస్ఎఫ్ నేతలు సహాయక చర్యలు చేపడుతున్నారు. నాలుగు రోజులుగా ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్న బాధితులు చీకట్లో చిరుదివేలుగా నడుములోతు నీటిని లెక్కచేయకుండా ఏ ఇంటిలో అన్నార్తులు ఉన్నారో వారిని మీకు ఎవరికైనా భోజనం కావాలా తాగడానికి మంచినీళ్లు కావాలా అని అడుగుతూ ముందుకు సాగుతున్నారు. అడుగడుగునా నాళాలు దాటు కుంటూ ప్రజల దగ్గరికి ఆపన్న హస్తం అందిస్తూ వరదలో చిక్కుకున్న వారి రోదన కన్నీళ్లు తెప్పిస్తున్న ఒడ్డున చేర్చుతున్నారు. రాత్రి -మిగతా 2 లో ...

రోడ్లు, కాల్వలు నిర్మించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర శివారు ప్రాంతమైన ప్రగతి నగర్‌లో రోడ్లు, కాలువల నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని -మిగతా 2 లో ...

వీడని కష్టాలు

రైతులకు నష్టపరిహారం ఇవ్వండి

విశాలాంధ్ర-తాడికొండ : తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగా రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. కంతేరులో తుఫాన్‌తో దెబ్బతిన్న పంటలను బుధవారం పరిశీలించారు. తుఫాన్‌తో రైతు పూర్తిగా నష్టపోయారని వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మెట్ట పంటలకు రూ.15 వేలు, మాగాణి భూములకు రూ.20 వేలు పరిహారం చెల్లించాలన్నారు. తక్షణమే -మిగతా 2 లో

(మొదటి పేజీ తరువాయి)

వరద ముంపు ప్రాంతాల్లో సీపీఐ బృందం పర్యటన

కందిపప్పు ఇతర నిత్యావసర వస్తువులను అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షలు నష్ట పరిహారం చేయాలని, జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగ్రంచిపోలు ముచ్చింతల వద్ద పడిన గండిని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాంతో కలసి పరిశీలించి, పంటనష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. వరదతో నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.లక్ష చొప్పున ఇతర పంటలకు తక్షణసాయంగా రూ.30 వేలు అందజేయాలని డిమాండ్ చేశారు. భూ ఆక్రమనల ఫలితంగానే బుడమేరు వరద ఉధృతి ఏర్పడిందని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అక్రమాలపై దృష్టి సారించాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో సిపిఐ శ్రేణులు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, సీపీఐ సీనియర్ నాయకులు బెల్లంకొండ బ్రహ్మం, నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు, పొన్నం నరసింహారావు, కట్ట చామంతి, మన్నే హనుమంతరావు, పేయ్యాల వెంకటేశ్వరరావు, జి దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోండి

ఎన్నడూ లేనివిధంగా బుడమేరు తాకిడికి ముంపుకు గురయ్యాయని ఆజాద్ అన్నారు. రైతుల పొలాల్లో ఉన్న నీరు బయటకు పోవడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి, దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతు, కౌలురైతులకు పరిహారంను వెంటనే అందించాలని వీరు ఈసందర్భంగా ప్రభుత్వాని డిమాండ్ చేశారు.

చీకటిలోనూ ఏఐఎస్ఎఫ్ సహాయక చర్యలు

8 గంటల నుంచి 12 గంటల వరకు దాతల దగ్గర నుంచి సేకరించిన భోజన పాకెట్లు వాటర్ బాటిల్స్ ప్యాకెట్లను పంచుతున్నారు. ఈ కార్యమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం సాయికుమార్, కృష్ణాజిల్లా కన్వీనర్ సాధిక్‌బాబు, విజయవాడ నగర అధ్యక్షులు రంజిత్, సహాయ కార్యదర్శి సుధీర్, నాయకులు అభిషేక్, సురేష్, సాయి, రామ్ బ్రహ్మం, వెంకట్, దుర్గాప్రసాద్, సన్నీ, రాజు, నవీన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు, కాల్వలు నిర్మించాలి

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. ఇటీవలన కురిసిన భారీ వర్షానికి ప్రగతినగర్‌లోని వివిధ వీధులలో నివసించే ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. వీధులన్నీ జలమయం అయ్యాయి. ఈ నేపథ్యంలో సీపీఐ బృందం బుధవారం ప్రగతినగర్‌లో పర్యటించింది. ఆయా ప్రాంతాలను పరిశీలించింది. కోట మాల్యాద్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రగతినగర్ అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. సరైన రోడ్లు, కాలువల సౌకర్యాలు లేక ఇటీవల కురిసిన వర్షానికి ఈ ప్రాంతమంతా జలదిగ్భందంలో చిక్కుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. నీరు ప్రవహించడానికి తగిన విధంగా కాలువలు సైతం ఇక్కడ లేవని అన్నారు. ఈ ప్రభుత్వమైన ప్రగతినగర్ అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌లు రోడ్లు, కాలువల ఏర్పాటుకు త్వరితగతిన అడుగులు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరావు, చెవుల పున్నయ్య, ఏసు, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వండి

పంట అంచనాలను తయారు చేయాలన్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

వంతెన ఏర్పాటు చేయండి: తుఫాన్ కారణంగా నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిన కంతేరు ఎర్ర వాగు వద్ద వంతెనను ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్య దర్శి కాబోతు ఈశ్వరరావు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. తుఫాన్ వల్ల దెబ్బతిన్న ఎర్ర వాగు వంతెనను బుధవారం పరిశీలించారు. తుఫాన్ వల్ల కంతేరు.... తాడికొండ రహదారి పూర్తిగా దెబ్బతిందని అన్నారు. ఎర్ర వాగు వద్ద వంతెన ఏర్పాటు చేయా లని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. కార్య క్రమంలో సీపీఐ తాడికొండ నియో జకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివ శంకర్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం కొండ సత్యానందం పాల్గొన్నారు.

అధ్యాపకులకు ఘన సత్కారం



విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం సాయంత్రం ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంస్థలు ఉపాధ్యాయ వృత్తిలో పలు అంశాలపై పీహెచ్డీ చేసి డాక్టరేట్ పొందిన పలువురిని కౌతా పూర్ణానందం కళావేదికపై ఘనంగా సత్కరించాయి. డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ కమ్ముల శేషు కుమార్, డాక్టర్ రామతీర్థ, డాక్టర్ జయంతి చక్రవర్తి, డాక్టర్ సశ్రీ, కె.వి బ్రహ్మానందం లను చింతకాయల చిట్టిబాబు, కోట వేంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

సికింద్రాబాద్ వైపు రైళ్ల సర్వీసులు ప్రారంభం

-కొండపల్లి ట్రాక్‌పై మళ్ళీ నీళ్లు రావటంతో మరలా అంతరాయం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలకు రైళ్ళ రాకపోకలపై తీవ్రమైన ప్రభావంతో రైళ్ళను నిలిపివేశారు. వర్షాలు తగ్గుముఖపట్టడంతో పలు చోట్ల వరద రావటంతో రైల్వేట్రాక్‌లను పునరుద్ధరించే పనుల్లో అధికారులు,సిబ్బంది రేయింబవళ్ళు కృషి చేసి వరంగల్ వైపు బుధవారం మధ్యాహ్నం నుండి ఒక ట్రాక్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆ ట్రాక్‌పై మొదటగా గొల్కోండ ఎక్స్‌ప్రెస్‌ను సికింద్రబాద్‌కు నడిపారు.అధికారులు సంతృప్తి చెంది బుధవారం రాత్రి నుండి రైళ్ళను యధావిధిగా పునరుద్ధరించే చర్యలు చేపట్టారు. మరొపక్క రాయనపాడు వద్ద పట్టాలపై నీరు తొలగటంతో రైళ్ళను నడపటానికి ప్రయత్నాలు చేస్తుండగా మరలా అకస్మాత్తుగా సాయంత్రం మరలా కొండపల్లి ట్రాక్‌పైకి బుడమేరు నీళ్ళు రావటంతో అధికారులలో మరలా టెన్షన్ మొదలైంది. మధావిధిగా రాకపోకలు సాగుతాయని సంతోషం వ్యక్తం చేసినంత సమయం కుడా లేకుండా మరలా కొండపల్లి వద్ద ట్రాక్‌పైకి నీళ్ళు వచ్చాయి. ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రయాణికులకు సూచిస్తున్నారు దాంతో తీవ్ర ఇబ్బందులు పుడుతున్నాయని వారు అవేదన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే ట్రాక్‌లపై నీళ్ళు నిలబడకుండా ఉండే విధంగా రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రత్యేక సిబ్బంది నియమించి, వారు అప్రమత్తంగా ఉండే విధంగా ప్రత్యేక అధికారులను నియమించి పరివేక్షించే విధంగా చర్యలు చేపట్టారు.రైళ్ళ వేగాన్ని కూడా అవసరమైతే నియంత్రిచే విధంగా చర్యలు తీసుకున్నారు.అధికారులు డివిజనల్ కార్యాలయంలో అధికారులు 24 గంటలు పరిస్థితిని సమిక్షిస్తూ అవసరమైన సూచనలు,సలహాలు అందజేస్తూన్నారు.ఎటువంటి పరిస్థితినైన ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రయాణికులు తమ ప్రయాణం రద్దు చేసుకున్న వారికి పూర్తిగా డబ్బు వాపసు చేస్తున్నామన్నారు.

ఉధృతంగా బుడమేరు

విశాలాంధ్ర-గుడివాడ : నందివాడ మండలంలో బుడమేరు ఉగ్రరూపం చూపిస్తు రికార్డు స్థాయిలో నీటి ప్రవాహం పెరిగిపోతుంది. నీట మునిగిన వేలాది ఎకరాల వరి పంట, పలు చోట్ల చేపలు చెరువులకు గండ్లు. మారుమూల ప్రాంతాలకు సైతం బొట్లలో వెళుతూ ఆహారం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అనుచరులు. బుధవారం పుట్టగుంట వద్ద బుడమేరు ప్రవాహాన్ని పరిశీలించిన కలెక్టర్ బాలాజీ,ఎస్పీ గంగాధర్‌రావులు. మండలంలోని ముంపు గ్రామాల పరిస్థితిని కలెక్టర్ బాలజీకు వివరించారు.

పునరావాస కేంద్రానికి తరలింపు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్ష సూచనలు ఉండటంతో గుడివాడ ఆర్డీఓ ఆదేశాలతో మండలంలోని కౌతవరం పరిధిలోని క్యాంబెల్ కెనాల్ మరియు రైవిస్ కెనాల్ వెంబడి ఏళ్ల తరబడి నివసిస్తున్న 71 మంది చెంచులను ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగా గుడ్లవల్లేరు రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు కౌతవరం హై స్కూల్ దగ్గర ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి బుధవారం రాత్రి తరలించారు. ఒకవైపు కురిసిన వర్షాలకు కాలువలు ఉద్రుతుతిగా ప్రవహిస్తుండటంతో ఇంకా భారీ వర్షపాతం నమోదైతే కాలువలు రెండు పొంగి వీరి నివాసాలు మొత్తం జలమయ్యే అవకాశం ఉందని అందుకనే వీరిని తక్షణమే పునరావాస కేంద్రానికి తరలించాం అని గుడ్లవల్లేరు ఇన్చార్జి తహసీల్దార్ కనకదుర్గ తెలిపారు. వీరికి పునరావాస కేంద్రాల్లో వసతిని మరియు ఆహారాన్ని ఏర్పాటు చేసి వైద్య సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నామని ఆర్ఐ షకీలా బేగం తెలిపారు.

రాపిడో బృందాల ప్రయత్నాలను అందించిన సీఎం



విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : తీవ్ర వరదలతో విజయవాడ అతలాకుతలం అవుతుంది. ఈ సంక్షోభానికి ప్రతిస్పందనగా, స్థానిక అధికారులు, నివాసితులకు సహాయం చేయడానికి రాపిడోస్ విజయవాడ బృందం ముందుకు వచ్చింది. రాపిడో ఉద్యోగులు ఒంటరిగా ఉన్న నివాసితులను చేరుకోవడానికి వరదలు ఉన్న వీధుల గుండా నావిగేట్ చేస్తున్నారన్నారు. వరదల్లో చిక్కుకుపోయిన కుటుంబాలకు ఆహార ప్యాకెట్లు మరియు నీటిని పంపిణీ చేయడానికి అవిశ్రాంతంగా పని చేస్తోందనీ, ఈ సవాలు సమయంలో ప్రాథమిక మనుగడ అవసరాలను తీర్చేలా చేస్తున్నారన్నారు. గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నగర పరిస్థితిని అంచనా వేస్తున్నప్పుడు ర్యాపిడో బృందం ప్రాణాలను కాపాడేందుకు ఎంతో శక్తితో పని చేయడాన్ని ఆయన చూశారు. విజయవాడ వాసులు ఎదుర్కొంటున్న కష్టాలను తగ్గించడంలో వారి కృషి యొక్క గణనీయమైన ప్రభావాన్ని గుర్తించి, వారి స్వచ్ఛంద సేవ కోసం రాపిడో బృందాన్ని బహిరంగంగా ప్రశంసించారు.ఈ బృందం స్థానిక అధికారులతో సన్నిహితంగా సమన్వయం చేసుకుంటూ, ప్రాణాలను కాపాడేందుకు విజయవాడలో రెస్క్యూ కార్యకలాపాలను నిర్వహిస్తోందన్నారు

ప్రజలను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

విశాలాంధ్ర-పెదపారుపూడి : ప్రజలను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ బుధవారం అన్నారు. మండలంలోని మోపర్రు, తమ్మలంపాడు, దోస పాడు, నాగాపురం, ఇంజిరంపాడు తదితర గ్రామాలలో వరద ముంపు కు గురైన పొలాలను,గ్రామంలోని గృహాలను సందర్శించి పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు వరద నీరు 6,000 క్యూసెక్కుల నీరు వన్నేరు, బుడమేరు కాలువల ద్వారా రావడం జరిగిందని అన్నారు. ఆ రీతిలోనే మోపర్రు గ్రామస్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కైలే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైసిపి నాయకులు గోళ్ల సోమేశ్వరరావు, జూపల్లి వెంకటరావు, శివయ్యే, జూపల్లి చంద్రశేఖర్, జాజుల చిన్నారి, ఆల రమేష్, లంకపల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

వీడని కష్టాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ నగరంలో వరద తగ్గుముఖం పట్టింది. అయినా కొన్ని ప్రాంతాల్లో ఇళ్లలో రెండు నుంచి మూడు అడుగుల మేర వరద నీరు, బురద ఉన్నాయి. దీంతో బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వరద తగ్గడంతో మృతదేహాలు పెద్ద ఎత్తున బయటపడుతున్నాయి. ఇప్పి వరకు విజయవాడ పరిధిలో 20కిపైగా మృతదేహాలు బయటపడినట్లు తెలుస్తోంది. దీంతో వరద వల్ల తప్పిపోయి తమవారు సురక్షితంగా ఎక్కడో ఒకచోట ఉండి ఉంటాతని భావిస్తున్నవారు భయాందోళనలకు గురవుతున్నారు.

బుడమేరు ప్రాంత ప్రజలకు ఎటువంటి ప్రమాదం లేదు : కలెక్టర్

బుడమేరు మళ్లీ వరద అంటూ వస్తున్న వదంతులు నమ్మవద్దని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజనా తెలిపారు. మళ్లీ వరద వస్తే ముందుగా ప్రజలకు సమాచారం అందిస్తామని తెలిపారు. ప్రజలు అన్ని జాగ్రత్తలు తీసుకొని సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని తెలిపారు.

కార్నియల్ వ్యాధులు కారణంగానే అందత్వం, దృష్టిలోపం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కార్నియల్ వ్యాధులు ప్రధాన కారణంగా అందత్వం, దృష్టిలోపం సంభవిస్తున్నాయని తెలిపారు. జాతీయ నేత్రదానం పక్షం సంద ర్భంగా నగరంలోని కోడి వెంకటాద్రి చౌదరి ప్రాంగణం దరి ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ లో నేత్రదానంపై అవగాహన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పలమనేరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ హాజరై జ్యోతి ప్రద్వాలంటూ సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వివిధ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఈ తరహా సదస్సులు ఎంతో ఉపయోగకరమన్నారు. ఎల్విపిఈఐ నిర్వహించడం శుభ పరిణా మన్నారు. ఎల్వీపీఈఐ కార్నియా అండ్ యాంటీరియర్ సెగ్మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ అరవింద్ రాయ్ మాట్లాడుతూ కార్నియల్ అంధత్వంపై ప్రజలకు అవగాహన కల్పించడం, దానం, మార్పిడి కోసం ప్రతిజ్ఞ చేయడం కోసం ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు జాతీయ నేత్రదాన పక్షం జరుపుకుంటారన్నారు.

తగ్గిన వరద..పంటలకు మాత్రం పూర్తినష్టమే

విశాలాంధ్ర-చల్లపల్లి : కృష్ణానదికి వదర ఉధృతి తగ్గింది. నాలుగు లక్షల క్యూసెక్కుల కంటే తక్కువగా వరద విడుదల జరుగుతుండటంతో క్రమేపీ వరద నీటిమట్టం తగ్గుతోంది. కొన్నిచోట్ల పంట పొలాల్లో పూర్తిగా నీరు వెనక్కి వెళ్లిపోగా, కొన్నిచోట్ల కొంతమేర చేలల్లో ఇంకా నీరు నిలిచేఉంది. చల్లపల్లి మండలం రాముడుపాలెంలో పుష్కరఘాట్ ఇంకా మునిగేఉంది. మహిమాన్విత శైవక్షేత్రం నడకుదురు శ్రీపృథ్వీశ్వరక్షేత్రం వెళ్లే రహదారి వరద ముంపు నుంచీ బయటపడింది. నదీ పరీవాహక ప్రాంతాల్లోని వాణిజ్య పంటలు ముంపు నుంచీ కొంతమేర బయటపడినప్పటికీ పంటలు పూర్తిగా నష్టపోయినట్లేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పునరావాస కేంద్రంలో బాధితులకు సాయం

విశాలాంధ్ర-పమిడిముక్కల: లంకపల్లి పునరావాస కేంద్రం లో ఉన్న 21 మందికి వస్త్రాలు, రగ్గులు, ఆహార పదార్థాలు ను చెరుకూరి బేబి సరోజినీ సహాయం అందించటం అభినందనీయమని ఎస్ఐ శ్రీను అన్నారు.బుధవారం లంకపల్లి పునరావాస కేంద్రానికి పెనుమత్స గ్రామానికి చెందిన చెరుకూరి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం భార్య బేబి సరోజినీ మానవతా దృక్పథంతో ఇరవై వేల రూపాయలు విలువైన నూతన వస్త్రాలు రగ్గులు ఆహార పదార్థాలు మంచినీటి సీసాలు లను సదరు గ్రామానికి చెందిన మొవ్వ రాము సమక్షంలో బాధితులకు అందజేశారు.ఆపద సమయంలో భాదితులను అందుకోవటం మానవ ధర్మమని బేబి సరోజినీ అన్నారు. ఈ కార్యక్రమంలో డి.టి.కె. ఏసుపాదం ఎంఆర్పిస్ నాయకులు జి.సురేష్ జె.నాగరాజు , నాగార్జున జి.సురేష్ ఎ.నాగేంద్రబాబు శేఖర్ పి.షోబాబు పాగోలు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో కలెక్టర్, ఎస్పీ పర్యటన

విశాలాంధ్ర-పెదపారుపూడి : భారీ వర్షాలకు మున్నేరు, బుడమేరు కాలువల ద్వారా ఎగువు నుండి దిగువకు వస్తున్న వరద నీరు ఇప్పటివరకు పొలాలు మునిగిన విషయం తెలుసుకున్న కృష్ణ జిల్లా కలెక్టర్ బాలాజీ బుధవారం మండలంలోని మోపర్రు గ్రామాన్ని సందర్శించి ప్రభుత్వం ద్వారా సేవా కార్యక్రమాలను అందించాలని మండల స్థాయి అధికారులకు సూచన చేశారని, అదేవిధంగా ఆ గ్రామం నుండి పునరావాసం కొరకు పెదపారుపూడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు కొన్ని కుటుంబాలను తరలించినట్లు ఎమ్మార్వో రంగారావు వివరించారు.

విగతజీవిగా ఐదు నెలల శిశువు

అబార్షన్ చేసి పారేసిన వైనం

విశాలాంధ్ర-తిరువూరు: గర్భాశయంలో పెరుగుతున్న ఐదు నెలల శిశువుని అబార్షన్ చేసి విగతజీవిగా స్థానిక తిరువూరు కట్లేరు వాగు బ్రిడ్జ్ కింద బుధవారం సర్జికల్ బాక్సులో తీసుకువచ్చి పడవేశారు. స్థానికుల సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది శిశు సంక్షేమ అధికారులకు ఆశ వర్కర్లు అక్కడికి చేర్చుకున్నారు. శిశువుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కానిస్టేబుల్ శివ, శిశు సంక్షేమ అధికారి సత్యవతి సంఘటన స్థలానికి పరిశీలించారు.

8 లక్షల ఆహార పొట్లాలు : ఎమ్మెల్యే యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : వరద బాధిత ప్రాంతాల్లో 8 లక్షలకు పైగా ఆహార పొట్లాలు పంపిణీ చేసినట్లు ఫుడ్ సెక్షన్ ఇంచార్జ్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. వరద బాధితులకు అందించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ఆహారాన్ని విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంకు తరలించి వరద బాధిత ప్రాంతాలకు పంపిణీ చేస్తున్నారు.

బాధితులకు మైత్రీ సాయం

విశాలాంధ్ర-మచిలీపట్నం : వర్షాలతో ఇబ్బందులు పడుతున్న విజయవాడ పరిసర ప్రాంతాల ప్రజల సహాయార్థం మచిలీపట్నం నుండి మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది బాధితులకు సరిపడా రూ.50 వేల బియ్యం, పాలు, బ్రెడ్, పండ్లు, బిస్కట్ పాకెట్స్, తాగునీరు ప్యాకెట్స్ వస్తువులు తీసుకుని ఫౌండేషన్ బృందం తోట్లవల్లూరు మండలం లంక గ్రామాలకు వెళ్లి బుధవారం అందజేయడం జరిగింది.

ముంపునకు గురైన పొలాల్లో బూస్టర్ డోస్ ఇవ్వాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: భారీ వర్షాలకు ముంపునకు గురైన పొలాల్లో రైతులు ఎకరానికి ఇరవై కేజీ యూరియా, పది కేజీల పోటాషియం బూస్టర్ డోస్ గా చల్లాలని డి.ఆర్.సి.డి.ఏ. జ్యోతి రమణ తెలిపారు.బుధవారం కపిలేశ్వరపురం ముళ్ళపూడి ఐనంపూడి వేల్పూరు గ్రామాల్లో ని ముంపు ప్రాంతాలను వ్యవసాయ శాఖ మరియు జిల్లా రిసోర్స్ సెంటర్ వారు సందర్శించారు.

చినముత్తేవిలో తగ్గని ముంపు

విశాలాంధ్ర-కూచిపూడి : భారీ వర్షాలు తగ్గి నాలుగు రోజులైనా మొవ్వ మండలంలోని చినముత్తేవిలో వరిపొలాలు నీళ్ల ముంపులోనే కొనసాగుతున్నాయి. డ్రైన్లలో నీరుపోకపైరునీళ్లలోనే మగ్గుతున్నాయి. బుధవారం సాయంత్రానికి కూడా మోకాళ్ళలోకి నీళ్లలోనే ఉన్నాయి.

300 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల పట్టణ శివారు 65వ జాతీయ రహ దారి పై అక్షయ హెూటల్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 300 కేజీల గంజాయి ని కంచికచర్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కంచికచర్ల పోలీసు స్టేషన్ లో బుధవారం నందిగామ ఏసిపి డాక్టర్ బి.రవి కిరణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి డాక్టర్ బి రవి కిరణ్ మాట్లాడుతూ దాడులు చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేర కు రాబడిన సమాచారంతో గ్రామీణ సిఐ డి. చవాన్, ఎస్సై బి. రాజు, సిబ్బంది కలిసి అకస్మికంగాదాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 300 కేజీల గంజాయిని, కారును, రూపాయలు 11,500 నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. పట్టు బడిన 300 కేజీల గంజాయి విలువ 30 లక్షల రూపాయలు విలువ ఉంటుందని, నర్సీపట్నం లో కేజీ గంజాయి 3000 రూపాయలకు కొనుగోలు చేసి ముంబై లో కేజీ సుమారు 10000 రూపాయలకు అమ్ముతున్నారని ఏసిపి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో గ్రామీణ సిఐ డి. చవాన్ ఎస్సై బి. రాజులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆహార పొట్లాలపంపిణీ

విశాలాంధ్ర, కూచిపూడి : వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం చల్లపల్లిలో వరద బాధితుల సహాయార్థం 150 మందికి పైగా బాధితులకు ఆహార ప్యాకెట్లను, వాటర్ బాటిల్స్ ఇచ్చారు. వాసవి క్లబ్ కూచిపూడి మొవ్వ అధ్యక్షులు ఎండూరి జగన్మోహనరావు, నంబూరుజగదీష్ కృష్ణ, జెడ్ సి వలివేటిలక్ష్మీ, మొవ్వ క్లబ్ కోశాధికారి పువ్వాడ వరలక్ష్మి పాల్గొన్నారు.

త్వరితగతిన గండి పూడ్చాలి ఆర్డీవో

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల గ్రామము లో గండి పడిన చెరువుని సందర్శించి అక్కడ ఉన్న అధికారులతో త్వరిత గతిన గండి పూడ్చి వేయాలని నందిగామ ఆర్డీవో రవీంద్రరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కంచిక చర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, వేమ కిషోర్ పాల్గొన్నారు.

పంట నష్టాన్ని గుర్తించండి: తహశీల్దార్ రాజకిషోర్

విశాలాంధ్ర-వీరులపాడు: వర్షాలకు మండలంలో జరిగిన పంటనష్టాన్ని గుర్తించి త్వరితగతిన నివేదికలు ఇవ్వాలని తహశీల్దార్ రాజకిషోర్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని నివేదికలు సమర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జోగేంద్ర ప్రసాద్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాబు, మండల వి ఆర్ ఓ లు, వి ఏ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు చేయూత

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : వరద ఉద్ధృతి నుంచి ఇంకా కొన్ని ప్రాంతాలు ఇంకా తేరుకొని పరిస్థితి నగరం లో ఉంది ఇటువంటి సమయంలో బాధితులకు తమవంతు చేయూత అందించటానికి ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ముందుకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు ఏపీ ఫెడరేషన్ తరుపున నీట మునిగిన ప్రాంతాల ప్రజలకు ప్రతిఒక్కరు వీలైనంత సహాయం చేయాటానికి కృషి చేస్తున్నారు. అలాగే ఆకివీడు ఛాంబర్ అధ్యక్షులు గొట్టిముక్కల సత్యనారాయణ రాజు ఫెడరేషన్ తరుపున 6 వేల మందికి ఫుడ్ ప్యాకెట్స్ పంపించటంతో వాటిని సితార సెంటర్, వైస్సార్ కాలనీ లో ప్రజలకు అందజేశారు. భాస్కరరావు మాట్లాడుతూ వరదలు తగ్గే వరకు ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ తరుపున ప్రజలకు ప్రతి రోజు ఆహార పదార్థాలు అందచేస్తూ, సహాయక కార్యక్రమాలలో పాల్గొంటామన్నారు.

ముగిసిన సైమా బ్యూటీ ఎక్స్పో

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : నగరంలోని స్థానిక ఎస్ఎస్ కన్వెన్షన్ లో సైమా బ్యూటీ ఎక్స్ పో ముగింపు సంబరాలు బుధవారం ముగిసాయి. ముఖ్య అతిథిగా ప్రముఖ సెలబ్రిటీ మేకప్ సినీ ఆర్టిస్ట్, అంతర్జాతీయ బ్యూటీ ఇన్ఫ్లుయెన్సర్ వోజాస్ రజిని పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్గనైజర్ కే శ్రీనివాస్ (మాలియో కాస్మెటిక్స్), బి శ్రీనివాస్ (బీ ఈ బీ కాస్మెటిక్స్), ఎం శ్రీనివాస్ (ఫెయిర్ టచ్ ఆర్గానిక్ ప్రొడక్స్), విల్సన్ తదితరులు పాల్గొన్నారు

సమన్వయంతో సహాయక చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సీఎం చంద్రబాబు సహాయక చర్యలు అందిస్తున్నారని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. డాక్టర్ చింత రంగధామారావు చారిటబుల్ ట్రస్ట్, సెల్ హెల్త్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ చింతా రవికుమార్ ఆధ్వర్యంలో 20వ డివిజన్ కృష్ణలంక లో పేదలకు దుప్పట్లు మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఐఏఎస్ అధికారిని మాధవిలతా వరద బాధితులకు దుప్పట్లు, చీరలు పంపిణి చేసారు. కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ,ట్రస్టు ప్రతినిధులు వేమూరి కాళీ కృష్ణ, గొంది ప్రదీప్, పాలడుగు పటేల్, చదలవాడ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ సాయం

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): భారీ వర్షాలు.. మరో వైపు విరుచుకుపడిన వరద ప్రభావంతో నగరం మొత్తం అతలాకుతలమైంది. ఈ ఘోర విపత్తు సమయంలో ఆపదలో ఉన్న వారికి సాయమందించేందుకు ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ సంస్థ ముందుకు వచ్చింది. వ్యాపార రంగంలోనే కాకుండా, అనేక సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలందుకున్న ఈ సంస్థ.. తాజా వరదల నేపథ్యంలో, వేలాది మంది బాధితులకు ఆహారం, తాగునీరు అందిస్తూ సేవాభావాన్ని చాటుకుంటోంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో సేవలందిస్తున్న ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ సంస్థ, విజయవాడ అర్బన్ రాజీవనగర్, కండ్రిక , ఉడా కాలనీలో ఆహారం, తాగునీటి పంపిణీ కార్యక్రమం చేపట్టింది. ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ సీఎండీ నాగ భాస్కరరావు మానికొండ సారథ్యంలో, ఆ సంస్థ ప్రతినిధులు మంగళాపురం గ్రామస్థులు బాధితుల చెంతకు వెళ్లి ఆహారమందించి భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ మార్కెటింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా..

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : విజయవాడ వరద బాధితులకు కృష్ణాజిల్లా అండగా నిలిచింది. విజయవాడలో వరదల కారణంగా కొన్ని రోజుల నుంచి తాగునీరు, ఆహారం కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున వారికి అవసరమైన తాగునీరు, పాలు, బిస్కెట్లు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. జిల్లా కలెక్టర్ బాలాజీ ఈ విషయమై ఎంపిడిఓలతో మంగళవారం రాత్రి ప్రత్యేక విడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న వాటర్ బాటిళ్లు, పాలు, బిస్కెట్లు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు సేకరించి విజయవాడ పంపాలని సూచించారు. వాటర్ ప్యాకెట్లు 16, 100,300 ఎంఎల్ వాటర్ బాటిళ్లు 4,314, 13,023 లీటరు బాటిళ్లు, 4,749 బిస్కెట్టు ప్యాకెట్లు, 1,46,147 పాల ప్యాకెట్లు, కొవ్వొత్తులు 44,041, అగ్గిపెట్టెలు46,785, దోమల చక్రాలు కొనుగోలు చేసి పంపించారు. కలెక్టర్ డీకె. బాలాజీ నేతృత్వంలో తరలించారు.

కులగణన అమలు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : కుల గణనకు మేముసముఖం గా ఉన్నామని ఆరెస్సెస చెప్పటం విడ్డూరమైన విషయం, ఇదికేవలం రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇచ్చిన ప్రకటనలా ఉందని రిటైర్డ్ డిజిపి, బీఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ డా. పూర్ణచంద్రరావు అభిప్రాయపడ్డారు.

బ్యాటిల్‌గ్రౌండ్స్ మొబైల్ ఇండియాలో డాల్బీ అట్మోస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): లీనమయ్యే వినోద అనుభవాలలో అగ్రగామిగా ఉన్న డాల్బీ లేబొరేటరీస్, డాల్బీ అట్మోస్ ఆడియో ఇప్పుడు, భారతదేశంలోని యువత అత్యంత ఇష్టపడే బ్యాటిల్ రాయల్ గేమ్ బ్యాటిల్‌గ్రౌండ్స్ మొబైల్ ఇండియా (బీజీఎంఐ)లో అందుబాటులోకి వచ్చిందని దాని రూపకర్త అయిన క్రాఫ్టాన్ ప్రకటించింది. బీజీఎంఐ ఎరేనా లేదా టీమ్ డెత్ మ్యాచ్ మోడ్‌లో, గేమింగ్ అనుభవంలో వాస్తవంలో వినిపించే శబ్దాన్ని అగ్రస్థానంలో ఉంచుతుంది. ఈ భాగస్వామ్యంతో భారతదేశంలోని డాల్బీ అట్మోస్ అందుబాటులో ఉన్న ఆండ్రాయిడ్ మొబైల్ పరికరాల వినియోగదారులు డాల్బీ అట్మాస్‌లో బీజీఎంఐని మరింత చక్కగా ఆస్వాదిస్తారు. దీనితో మొబైల్ ప్లేయర్‌లు డాల్బీతో తమ అభిమాన గేమ్‌ను మరింత ఎక్కువగా ఇష్టపడతారని క్రాఫ్టాన్ ఇండియా బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ సిద్ధార్థ్ మెర్రోత్రా పేర్కొన్నారు.

CHANGE OF NAME

I, SIRIPURAPU RAJESHWARI (Old Name), W/o. S. SIVA KUMAR, resident at D.No.4-91/1 (5-123/13), Mounika Residency, Ramavarapadu, Vijayawada Rural, Krishna District - 521108, A.P. I have Changed my name as RAJESHWARI LINGAYYA YERRAMSHETTY (New Name), W/o. S. SIVA KUMAR, Henceafter my name is Known as RAJESHWARI LINGAYYA YERRAMSHETTY (New Name), W/o. S. SIVA KUMAR, for all purposes.

SUMMONS

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JAGGAIAHPETA

O.S. No. 4 of 2020

Between:-

Andhra Bank, Jaggayyapet, represented by its Chief Manager - Plaintiff

And

A. Vinod & another - Defendants

To,

2nd Defendant.

Athuluri Vinod, S/o Balakrishna Naidu, Hindu, aged about 34 years, R/o Annapurna Nilayam, Vivekananda Nagar road, Jaggayyapet Town & Mandal, Krishna District.

Whereas the plaintiff has instituted a suit against you, for recovery of loan amount you are hereby summoned to appear in the Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such questions on the 9th day of September 2024 at 10-30 O'clock in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defense.

Take noticed that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)

B. Venkata Ramaiah, Advocate, Jaggaiahpet, 521175, N.T.R. District.

వరద బాధితులకు భోజనాలు ఏర్పాటు

విశాలాంధ్ర-కంచికచర్ల : వర్షాల కారణంగా వరద ముంపుకి గురైె కంచిక చర్ల ఓసీ క్లబ్‌లో పునరావాసం పొందుతున్న సుమారు 500 మందికి రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్ కంచికచర్ల మండల శాఖ పక్షాన అరటి పండ్లు పంపిణీ చేసి, రాత్రి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ ఎన్టీఆర్ జిల్లా శాఖ అధ్యక్షులు వేముల బిక్షమయ్య మాట్లాడు తూ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేయటమే కాకుండా, సమాజంలో ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు ప్రజలకు సాయం చేయటంలో కూడా రాష్ట్రోపాధ్యాయ సంఘం ముందుం టుందని అన్నారు. ఆర్థిక సాయం అందించిన ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులకు రాష్ట్రోపాధ్యాయ సంఘం సభ్యులందరికీ కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి విక్టర్ నగేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు శేషం గోపాలరావు, మండల అధ్యక్షులు నంద్రు సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బల్లా రవికుమార్, తంగిరాల రాంబాబు, జిల్లా కార్యదర్శి సయ్యద్ మౌలాలి, మండల ఉపాధ్యక్షులు మందా సుధాకర్, మాదుగుల వాసు బాబు, అమర్లపూడి జేమ్స్, ఇస్మాయిల్, జిల్లా కౌన్సిలర్ బాణావత్ శ్రీనివాసరావు, వీరులపాడు మండల నాయకులు శ్రీరామ్ మూర్తి, కొమ్ము కూరు దివాకర్, మద్దాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన నివాస గృహాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : పాతఎడ్లంకలో వరద ఉధృతికి నివాస గృహాలు నదీగర్భంలో కలిసిపోయాయి. మరికొన్ని నివాసాలు నదీ అంచునే కూలిపోవడానికి సిద్దంగా ఉన్నాయి.

కోతకు గురైన ఐనంపూడి డ్రైన్ కాలవకట్ట

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని అయినం పూడి డ్రైన్ కాలవ కట్ట కోతకు గురై నెలరోజులు కావస్తున్న సంబం ధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ వారంలో కురిసిన భారీ వర్షాలకు అది మరింత పెరిగి పెద్దదై రైతులను భయభ్రాంతులను చేస్తోంది. కాజ శివారు మండపాలెం సమీపంలోని మామిడి తోట కు వెళ్లె ప్రాంతంలోకాలిబాటబ్రిడ్జివద్ద కాలవ కట్ట కోతకు గురవడంతో తాటిబొండ్లువేసి తాత్కాలికంగా రాకపోకలను కొనసాగించారు. అధికారులు స్పందించి యుద్ద ప్రాతిపదిక మీద ఇసుక మోటర్లు వేసికాలవకట్టను కాపాడాలని రైతులతో పాటు కౌల సంఘం జిల్లా సహాయకార్యదర్శి శీలం నారాయణరావు ప్రభుత్వానికి విన్నవించారు.

కౌలు రైతులను ఆదుకోండి : డేవిడ్

విశాలాంధ్ర-ఏ కొండూరు:- రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు నీటి కుంటలుగా చెరు వులను తలపిస్తున్నాయని మెట్ట మాగాణి పంటలు పూర్తిగా నీటి మయమయ్యాయని పంటలు సాగుచేస్తున్న రైతులను కౌలు రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మేకల డేవిడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలో బుధవారం గొల్లమండల, రేపూడి. గొల్ల మండల తండా, కంభంపాడు గ్రామాలలో రైతులతో కలిసి ముంపుకు గురైన మెరక పంటలు మిర్చి. మినుము, పెసర, ప్రత్తి, కంది, పంటలను డేవిడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కౌలు రైతు గద్దల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎకరాకు పదివేల రూపాయల కౌలుకు తీసుకొని మిర్చి తోట వేయగా వర్షంతో మిర్చి పూర్తిగా దెబ్బతుందని ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద ఇస్తానన్న రూ.20 వేలు కూడాను నేటికివ్వలేదని కౌలు భూమిలో కొంత మినుము పంట వేయగా కాపు దశలో వర్షంలో తడిసి కాయలు మొలకలు ఎత్తాయని ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. మరో రైతు తెల్లూరి సంగీతరావు మాట్లాడు తూ వేలాది రూపాయలు అప్పులు తెచ్చి ఒక హెక్టారు భూమిలో ప్రత్తి పంట వేయగా పంట పూతదశలోనే నీట మునిగిందని అప్పులు ఎలా తీర్చలో పాలు పోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రెవిన్యూ అధికారులతో పంట నష్టాలను అంచనా వేయించి రైతులను కౌలు రైతులను ఆదుకోవాలని డేవిడ్ ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కోలా లక్ష్మీకాంతమ్మ భూక్యా బాలాజీ, జి భారతి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోండి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : వర్షంతో నష్ట పోయిన ప్రజలు, రైతులను ఆదుకోవాలని సీపీఐ నియో జకవర్గ, పట్టణసమితి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా సీపీఐ నియోజకవర్గ, పట్టణ కార్యదర్శులు అంబోజి శివాజీ, జూనెబోయిన శ్రీనివాసరావులు మాట్లాడుతూ వర్షంతో ప్రజలు తీవ్రంగా నష్టపోయా రని, తుఫానుతో భారీ ఎత్తున నష్టం జరగటంతో జాతి విపత్తుగా ప్రకటించాలని కోరారు. ఈ తుఫానుతో రోడ్లు పాడయ్యాయని వెంటనే రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరారు. వర్షంతో వచ్చిన వరదతో లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయని, ప్రజలు నిత్యావసరాలు, తాగునీరు లేక అవస్థలు పడుతున్నారని వాపోయారు. ఇళ్లలోకి నీళ్లు రావడంతో వస్తువులు పూర్తిగా పాడ య్యాయని, ఇళ్లు నేలమట్టమయ్యాని వారికి ఆర్థిక సాయం అందజేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. రైతులు తీవ్రంగా నష్టపోయారని వరి, మిర్చి, పత్తి, కూరగాయలు, ఆకుకూరల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, లక్షల ఎకరాలు వరద నీటిలో మునిగి సుమారు 30 వేల నుంచి ఒక్క లక్ష రూపాయల మేర పూర్తిగా పంట నాశనమై రైతులకు కడగండ్లు మిగి లాయని బాధను వ్యక్తం చేసారు. దీనితో వ్యవసాయం మీద ఆధారపడిన రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు రోడ్డున పడ్డారని, వీరితో పాటు రోజు వారీ బిల్డింగ్ పనుల కూలీలు సైతం పనులు లేక వారి కుటుంబాలు అవస్థలు పడుతున్నాయి. వీరితో పాటు వ్యాపారస్తులు, కుటీర పరిశ్రమలు వారికి ఇబ్బందులు పడుతున్నారు. క్రిస్టియన్ పేట దగ్గర సాయి కృష్ణ అండ్ టింబర్ డిపోలోని సుమారు రూ.20 లక్షల విలువైన కలప వరద నీటిలో కొట్టుకొని పోయిందని ఇటువంటి ప్రకృతి విపత్కర వరద ముంపునకు పం టలు, ఇళ్లు మునిగి నష్టపోయిన రైతులను, ప్రజలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని,వరద వల్ల అవ స్థలు పడుతున్న ప్రజలకు రోజు వారీ సౌకర్యాలను కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, మెటికల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల స్థితిగతులపై ఉన్నతాధికారుల విచారణ

విశాలాంధ్ర-కూచిపూడి : వర్షానికి పాఠశాలల స్థితిగతులను పరిశీలించాలని కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారిణి తాహెరా సుల్తానా ఆదేశించారు. ఈ నేపధ్యంలో వర్షాలకు పాఠశాల భవనాలు, ప్రాంగణాల పరిస్థితులను బుధవారం పరిశీలించి మండల విద్యాశాఖ అధికారులకు నివేదిక అందజేశారు. దీనిలో భాగంగానే మొవ్వ మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక ఎయిడెడ్ ఉన్నత పాఠశాల, మూడు ఎంపీ యూపీ పాఠశాలలు, 46 ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలల పరిస్థితు లను ఆయా పాఠశాలల యాజమాన్యం పరిశీలించి మండల విద్యాశాఖ అధికారులు ఎన్. శివశంకరరావు, కే శ్రీలక్ష్మి లకు వివరించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు వెల్లడించారు. మంచి మంచినీటి వస్తువులు పరిశుభ్రత గానే ఉన్నట్లు తెలిపారు.

వరదబాధితులకి పింఛన్ విరాళం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- మురాల వెంకటేశ్వరరావు తనకు ప్రభుత్వం అందించే ఒక నెల ఫించన్‌ను వరద బాధితుల సహాయానికి విరాళంగా అందజేశారు. మండల పరిధిలోని పెదతుమ్మిడి గ్రామానికి చెందిన మురాల వెంకటేశ్వరరావు వరద బాదితుల ఆర్తనాదాల చూసి చలించిపోయాడు. వరద బాదితులకు సహాయం అందించాలనే పింఛన్ డబ్బులు రూ.4 వేలను స్థానిక తహశీల్దార్ భరత్ రెడ్డికి బుధవారం అందజేశారు.

వరద బాధితులకు ఆహార ప్యాకెట్లు

విశాలాంధ్ర-గన్నవరం : విజయవాడలోని వర్షాలకు ముంపునకు గురైన బాధితులకు విజయ వాడ యూనిట్ కమాండింగ్ అధికారి ఆహార ప్యాకెట్లు అందించారు. బుధవారం వరద ప్రాంతాలను పరి శీలించి బాధితులకు ఆహార ప్యాకెట్లు అందించి అధైర్య పడవద్దని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అజిత్ సింగ్ రాతి, స్టాఫ్, ఖాసీం కడెట్స్ సిబ్బంది పాల్గొన్నారు

ప్రజలను ఆదుకోవాలి : సామినేని

విశాలాంధ్ర- జగ్గయ్యపేట : పట్టణంలో వరద ముంపుకు గురైన ప్రాంతాలను మరియు జగ్గయ్యపేట పట్టణ ప్రజలకు తాగు నీరందించే హెడ్ వాటర్ వర్క్స్ ను మాజీ ప్రభుత్వ విప్ ఉదయభాను బుధవారం పరిశీలించారు. వరద విపత్తుతో నష్టపో యిన ప్రజలు, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వరద ముంపుకు నష్టపోయిన ప్రజానీకానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేసారు. నియోజక వర్గంలో వరద విపత్తు వల్ల సుమారుగా 1000 కోట్ల నష్టం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో రైతులు ప్రత్తి, మిర్చి, వరి లాంటి వాణిజ్య పంటలు వేశారన్నారు. మంచినీటి సమస్యను త్వరితగతిన పూర్తి చేయడానికి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పూర్తి స్థాయిలో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

బాలుర వసతి గృహానికి చేయూత

విశాలాంధ్ర-మచిలీపట్నం : నగరంలో ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 140 మందికి వసతి గృహం నిర్వహిస్తున్నారు. అయితే విద్యార్థులకు సీలింగ్ ఫ్యాన్లు, దోమతెరలు, ఆర్వో వాటర్ ప్లాంట్, సీసీ కెమెరాలు ఏర్పాటు అవసరముందని మీడియా గ్రూపులో ఇచ్చిన వార్తకు మచిలీపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ బ్యాంకింగ్ ఆఫీస్ స్పందించింది. బుధవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ ఎస్. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బ్యాంక్ సిబ్బంది వసతి గృహం నిర్వాహకులు ఆరు సీలింగ్ ఫ్యాన్లు ఆరు రూములకే కావాల్సిన దోమతెరలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగస్తులు అధికారులు కలిసి ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

1250 హెక్టార్లలో వరిపంట నీటమునక

విశాలాంధ్ర-చల్లపల్లి : మండలంలో 1250 హెక్టార్లలో వరి పంట నీటమునిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు గుర్తించారు. ముంపు గ్రామాల్లో మండల వ్యవసాయశాఖ అధికారిణి జి.సాయిసింధు పర్యటించి రైతులకు సూచనలు అందిస్తున్నారు. ఘంటసాల కేవీకే శాస్త్రవేత్తలు, గుంటూరు లాం ఫాం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా. సత్యానారాయణ తదితరులు మంగళాపురం గ్రామంలో పర్యటించి పంట నష్టం పరిశీలించారు. కృష్ణానదికి వరదనీటి విడుదల జరుగుతున్న నేపధ్యంలో మురుగు కాల్వలు ఎగదట్టి ఉండటంతో ఇంకా మంగళాపురం, మాజేరు గ్రామాల్లో వరిచేలల్లో నీరు పూర్తిగా బయటకు వెళ్లలేదు. మండల పరిధిలో ప్రధానంగా మంగళాపురం, మాజేరు గ్రామాల్లో వరి నీటమునిగింది.

విజయవాడకు వెళ్ళిన మునిసిపల్ కమిషనర్

విశాలాంధ్ర-వినుకొండ: నూతనంగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వం హుటాహుటిన విజయవాడకు వెళ్ళాలని ప్రభుత్వం ఆదేశించింది. వినుకొండలో తుఫాను కారణంగా పలు ప్రాంతాలు పర్యటించి సహాయక చర్యలు చేపట్టి పట్టణ శివారు కాలనీలో పర్యటించి పేద కుటుంబాలకు భరోసా కల్పించి ఆదుకున్న సుభాష్ చంద్రబోస్ కు విజయవాడ వరద విపత్తుపై ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ సిబ్బందితో విజయవాడ వెళ్లి కృష్ణలంక తదితర ముంపుకు గురైన పలు ప్రాంతాలలో సహాయక చర్యలు చేపడుతున్న వినుకొండ మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌ను పలువురు అభినందించారు. వారు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తూ వినుకొండ బదిలీపై వచ్చారు. విజయవాడ మున్సిపల్, కార్పొరేషన్‌లో సుభాష్ చంద్రబోస్ విధులు నిర్వహించిన అనుభవం ఉన్న కారణంగా సుభాష్ చంద్రబోస్‌ను విజయవాడ వరద విపత్తుపై విజయవాడకు పిలిపించగా సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.

పౌష్టికాహారం వారోత్సవాలు

విశాలాంధ్ర-వినుకొండ: పౌష్టికహారం వారోత్సవాలు వినుకొండలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో ఎం అనురాధ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కొత్తపేట 1 సచివాలయం అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికహారం మహోత్సవాలు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఈనెల 1 నుంచి 30 వ తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని అంగనవాడీ సెంటర్ నందు వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిఎం ఓ అనురాధ సూపర్‌వైజర్ కే శ్రీలత పాల్గొంటా రని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారంలోని పోషక విలువలు గురించి వివ రించారు. సీడీ పీవో ఏం అనురాధ, సూపర్‌వైజర్ శ్రీలత, అంగన్వాడీ కార్యకర్తలు ఉమాశంకరి, అరుణ, బి. నిర్మలా, బి.జ్యోతి, నాగమణి, కే.సునీతలు పాల్గొన్నారు.

బాధితులకు విజ్ఞాన్స్ వర్సిటీ చేయూత

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీ విజయవాడలోని వరద బాధితులకు చేయూతగా ఆహారాన్ని అందించామని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనివర్సిటీ నుంచి వరుసగా రెండో రోజు ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన ఆరు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ తరుపున వరద బాధితుల కోసం 10 వేల కిచిడీ, పెరుగన్నం, వాటర్ ప్యాకెట్లను ప్రత్యేకంగా ప్యాకింగ్ చేయించి బాధితులకు అందించామన్నారు. ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

వరదలను రాజకీయాలకు వాడడం విడ్డూరం

ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

విశాలాంధ్ర-వినుకొండ: వరదలను కూడా రాజకీయాలకు వాడుకోవడం రాక్షసత్వానికి పరాకాష్టమని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వరదలు వంటి విపత్తుల్లో ప్రజలను సాధ్యమైనంత మేర ఆదుకోవాల్సింది పోయి వాటిని కూడా రాజకీయాలకు చెయ్యడం వైకాపా, జగన్‌రెడ్డి రాక్షసత్వానికి పరాకాష్టమని ఆయన ధ్వజమెత్తారు. పీకల్లోతు నీళ్లలో మునిగి ఉన్న ప్రజలకు ఈ సమయంలో కావాల్సింది ఆహారం, ఔషధాలు, తక్షణ సాయం అని మరిచిపోయి పనికి మాలిన మాటలు మాట్లాడితే ఎలా ప్రశ్నించారాయన. వారి అడ్డగోలు అబద్ధాలు, తప్పుడు ప్రచారాలను ప్రజలు చీ కొట్టి తిరస్కరించినా ఇంకా అదే రీతిలో ప్రజల్ని మోసగించవచ్చని అనుకుంటే పొరపాటే అని చురకలు అట్టించారు. కష్టం వచ్చిన ఐదు రోజుల తర్వాత విధి లేని పరిస్థితుల్లో విమర్శలకు లండన్ పర్యటన రద్దు చేసుకున్నా మాజీ సీఎం జగన్ రెడ్డి బుద్ధి మాత్రం మారినట్లు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. గడిచిన అయిదేళ్ల అధికారం వెలగబెట్టిన జగన్ రెడ్డి బుడమేరు బాగు కోసం ఏం చేశారు? వాగులు, వంకల్లో పూడి కతీతలు, ఆక్రమణల తొలగింపులపై సరైన చర్యలు ఎందుకు తీసుకోలేదు? అని చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఇదే సమయంలో బాధితులకు సాయం అందలేదని జగన్ అనడం తప్పు, అన్నివిధాల ప్రభుత్వం ఆదుకుందని ప్రజలే చెబుతున్నా సిగ్గులేకపోతే ఎలా అని మండి పడ్డారు. జరుగుతున్న పరిణా మాలు చూస్తే ప్రకాశం బ్యారేజీ గేట్ల విషయంలో కూడా వైకాపా కుట్రలు దాగి ఉన్నాయనే అనుమానాలు వస్తున్నాయన్నారు. ఒకవేళ అవే గనక నిజమైతే బాధ్యులైన వారిని ఆ దేవుడు కూడా కాపాడలేడని హెచ్చరించారు. 20ఏళ్ల క్రితం ఇదే బుడమేరు పొంగినప్పుడు కూడా విజయవాడ లో మోకాళ్లోతే నీరు వచ్చిందని... కానీ ఇప్పుడు నగరం మొత్తం మునిగిపో వడానికి వైకాపా నేతలు చేసిన ఆక్రమణలే కారణమనీ స్పష్టం చేశారు. అందుకే జగన్ లాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండడం ఆంధ్రప్రదేశ్ చేసుకున్న ఖర్మ అని ప్రతిఒక్కరూ తిట్టుకుంటున్నా రన్నారు. ఒకప్పుడు ఇదే జగన్ రెడ్డి ఇసుక మాఫియా కారణంగానే అన్నమయ్య ఆనకట్ట కొట్టుకుపోయింది.

45మంది ప్రాణాలు పోయాయి, వేలాదిమంది నష్ట పోయారనీ ఈ సందర్భంగా గుర్తు చేశా రు. కాబట్టి ఇకనైనా జగన్ రెడ్డి శవాలపై పేలాలు వేరుకునే చిల్లర మనస్తత్వాన్ని మార్చుకోవాలని, సాక్షి పత్రికలో, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు ఆపితే మేలని జీవీ హితవు పలికారు.

బాధితులను ఆదుకునేందుకు సహకరించాలి: ఎమ్మెల్యే అహ్మద్ నసీర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గత నాలుగు రోజుల క్రితం ఎడతెరి లేకుండా కురిసిన వర్షాలకు విజయవాడలో పలు ప్రాంతాలు జలమయమై ఇళ్లలో నీరు చేరి వంట వండుకునే పరిస్థితి లేని బాధితులకు తమ వంతు సహాయం అందించేందుకు స్వచ్ఛందంగా ప్రతిఒక్కరూ ముందుకురావాలని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ సౌజన్యంతో గుంటూరు ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో విజయవాడ వరద బాధితుల కోసం 14,500 లీటర్ల పాలు, 10 వేల భోజన ప్యాకెట్లు, 14 వేల వాటర్ బాటిళ్లు, 5 వేల బిస్కెట్ ప్యాకెట్లు, కొవ్వొత్తులు, దోమల అగర్బత్తులతో ఉన్న వాహనాలను ఎమ్మెల్యే నసీర్ పచ్చజెండా ఊపి తరలించారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ అధ్యక్షులు సిటీ బస్ బాబు, కార్పొరేటర్ పోతురాజు సమత, కొనకళ్ళ సత్యం, జుజ్జురి శేష ప్రభాకర్ రావు, రామకృష్ణ, నిరంజన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వరద ముంపు వీడేంత వరకు

సహాయ కార్యక్రమాలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వరద ముంపు పూర్తిగా కంట్రోల్‌లోకి వచ్చేవరకు సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటామని జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ తెలిపారు. జాతీయ టీడీపీ ఆదేశాల మేరకు విజయవాడ ముంపు బాధితుల సహాయ కార్యక్రమాల్లో గుంటూరు నుండి రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో 3000 ప్యాకెట్ల భోజనాలు, వాటర్ బాటిల్లు తరలించారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ గుంటూరు తెలుగు యువతను టీడీపీ ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లో, విజయవాడలోని 45,46,47 డివిజన్లలో సహాయ కార్యక్రమాల కోఆర్డినేటర్‌గా తమను నియమించారని తెలిపారు. వరద ముంపు బాధితుల చిట్టచివరి ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

పత్తి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

మేకపోతుల శ్రీనివాస రెడ్డి

విశాలాంధ్ర-మాచర్ల: ఇటీవల కురిసిన భారీ వర్షాల ధాటికి పంట నష్టం జరిగిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి వెంటనే ఆదుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా సీపీఐ రైతు సంఘం మాజీ అధ్యక్షులు మేకపోతుల శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నాలుగేళ్లుగా కాలం కలిసి రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కనీసం ఈ సంవత్సరమైనా పంటలు పండుతాయని ఆశించిన రైతాంగానికి అకాల వర్షం నట్టేట ముంచిందన్నారు. దీంతో వేలాది ఎకరాల పత్తిపైరు ఎర్రబడిందని, ఇక ముదురు పత్తి కైతే గూడ రాలిపోయి, కాయలు కుళ్ళిపోయినట్లు గుర్తించామన్నారు. వేలకు వేలు అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులతో పాటు ఆరుగాలం శ్రమించిన కష్టం కూడా వృధా అయిందన్నారు. జరిగిన నష్టాన్ని వ్యవసాయాధికారులచే సర్వే చేపించి, పెట్టుబడులకు నగదుతో పాటు, ఎరువులను కూడా ప్రభుత్వమే అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో టౌన్ సెక్రటరీ మిద్దె పోగు బాబురావు, సిహెచ్ లింగారెడ్డి, ఎం రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం

విశాలాంధ్ర-వినుకొండ: విజయవాడ వరద బాధితుల సహాయార్థం తహసీల్దారు కార్యాలయం, వినుకొండ మునిసిపాలిటీ కార్యాలయం సంయుక్తంగా కలిసి సుమారు రూ. 1,30,000ల విలువగల బిస్కెట్స్, వాటర్ బాటిల్స్, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు వినుకొండ మండల కేంద్రం నుండి దాతల సహాయ పంపడం జరిగింది. మండల స్పెషల్ అధికారి, వినుకొండ తహశీల్దారు, వినుకొండ మునిసిపల్ కమీషనర్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సహాయ కార్యక్రమానికి సహకరించిన దిలీప్ కుమార్ ఇండో నాకోఫ్ కెమికల్స్ లిమిటెడ్, పొట్ల రాధాకృష్ణమూర్తి వినుకొండ, క్రషర్ అసోసియేషన్, మాదినేని ఆంజనేయులు ఏను గుపాలెం, వినుకొండ ఫర్టిలైజర్ అసోసియేషన్ , వినుకొండ దాల్‌మిల్ అసోసియేషన్ , నలబోతు రవి అందుగులపాడు, వినుకొండ కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ , క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ , గోల్డ్ షాప్స్ అసోసియేషన్ , ములే వెంకటేశ్వరరెడ్డి వినుకొండ, ఇమ్మడిశెట్టి సూరిబాబు ఆంజనేయ విలాస్, పెనుగొండ శ్రీను సహకరించారు.

జన్మదిన వేడుకలకు దూరం - దేగల ప్రభాకర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : తుఫాన్ కారణంగా రాష్ట్రం మొత్తం విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్న కారణంగా గురువారం జన్మదిన వేడుకలకు దూరంగా ఉంటున్నట్టు టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, అభిమానులు ఎటువంటి వేడుకలు జరపవద్దని సూచించారు. వరద బాధితుల కోసం వ్యయం చేయాలని పిలుపునిచ్చారు.

బాధితులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-దాచేపల్లి: రామాపురం లోని ఉన్నత పాఠశాలలో తలదాచుకున్న వరద ముంపు బాధితులకు బుధవారం నవ సమారిటన్ సేవా సంస్థ అధ్యక్షుడు గంగోలు బుల్లయ్య దంపతులు దుప్పట్లు పంపిణీ చేశారు. తహశీల్దార్ కుటుంబరావు, ఎంపీడీవో శోభా రాణి, టీడీపీ నేత వేముల వినోద్ రెడ్డి, వీర్ల రామకోటయ్య, వేముల వీరరాఘవరెడ్డి, వెంకటేశ్వర్లు, శేఖం రెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధికి దాతలు సహకారం

విశాలాంధ్ర-పెదనందిపాడు: స్థానిక పిఎఎస్ కళాశాల అభివృద్ధికి దాతలు సహకారం అందిస్తున్నారు. హైదరాబాదుకు చెందిన బయోఫోర్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ రంగిశెట్టి జగదీష్ బాబు, డాక్టర్ పుల్లగూర్ల మాణిక్ రెడ్డి లు బుధవారం లక్ష రూపాయల విరాళాన్ని కళాశాల అభివృద్ధికి అందజేశారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ, సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

విశాలాంధ్ర

హిడెన్ కెమెరా ఘటనపై మహిళా కమీషన్ నోటీసులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ హిడెన్ కెమెరా ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమీషన్ నోటీసులు జారీ చేసింది. మూడు వందల మంది విద్యార్థులు ఉన్న లేడీస్ హాస్టల్ వాష్ రూమ్‌లలో హిడెన్ కెమెరాలు ఘటనను కమీషన్ సుమోటోగా తీసుకుంది. హాస్టల్ విద్యార్థినీలతో సంభాషించి హాస్టల్ వాష్ రూమ్స్ పరిశీలించడం జరిగింది. విద్యార్థులు మహిళ కమీషన్ ఛైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మితో పలు అనుమానాలు వ్యక్తపరుస్తూ న్యాయం చేయాలని కోరగా, కళాశాల యాజమాన్యం, హాస్టల్ సిబ్బంది ఈ నెల 10వ తేదిన ఉదయం 11 గంటలకు మహిళా కమీషన్ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేయడం జరిగింది. వివరణ ఇచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయని మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ లక్ష్మీ ఒక ప్రకటనలో తెలియజేశారు.

బాధితులకు ఎమ్మెల్యే కన్నా పరామర్శ

విశాలాంధ్ర-సత్తెనపల్లి: విజయవాడలోని 15వ డివిజన్ వరద బాధితులను. సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ బుధవారం పరామర్శించారు. అనంతరం నిత్యాసర వస్తువులు పంపిణీపై ఆయన ఆరా తీశారు. ఎవరికి అందలేదని ఫిర్యాదులు రాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని జలదిగ్బంధంలో చిక్కుకున్న ప్రజలకు ఆహార పదార్థాల కొరత లేకుండా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రాంతాల్లో ఇప్పటికీ ముంపులో ఉన్న బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లారు. వరద బాధితులకు అందుతున్న సాయాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారి ఆవేదన, బాధను విని ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. 15వ డివిజన్‌లో ఆహార పొట్లాలు, పాలు, వాటర్ బాటిళ్లు కన్నా పంపిణీ చేశారు.

CHANGE OF NAME

I, **NITTALA ANNAPURNA VISALAKSHI** (Old Name), **w/o. DVSR BM SUBHRAMANYAM**, D/o, **NITTALA BUCHAIAH**, resident of D.No: 5-13-20/2, Nagarjuna Colony, Sattenapalli Town and Mandal, Palnadu Dist. Pin code : 522403, A.P. Indian. Have changed my Name to **DURVASULA ANNAPURNA VISALAKSHI** Hereafter my Name is Known as **DURVASULA ANNAPURNA VISALAKSHI.**

SATTENAPALLI MUNICIPALITY : SATTENAPALLE

e-Procurement Tender Notice

Short Tender Notice No.12/2024-25/E1/SAPMPLTY, Dt. 04-09-2024

1.	No. of works	1.00 No.
2.	Total Value of Works	13.00 Lakhs
3.	Bid Document Download Starting Date	05/09/2024 11.00 AM
4.	Bid Document Download End Date	24/09/2024 2.00 PM
5.	Last Date & Time for receipt of bids	24/09/2024 3.00 PM
6.	Bid Opening Date	24/09/2024 4.00 PM

Further details can be seen @e-Procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner,
SATTENAPALLI MUNICIPALITY : SATTENAPALLE

దావా సమన్లు

IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE :: GUNTUR
E.P.No. 91 / 2021 IN O.S. No. 311 / 2018

Between:
Tedla Chennakesava Rao ...Decree-holder
and
Devagiri Srinivasa Reddy ...Judgment-Debtor

To:
Devagiri Srinivasa Reddy, S/o.Venkata Subba Reddy, R/o.D.No.18-34-9, Lanchester Road, Sangadigunta, Guntur-522003.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సమన్లు Substituted Service ద్వారా పేపరు ప్రకటనకు ఆర్డరు వేస్తూ, మీ యొక్క హాజరు నిమిత్తం **ది.26-09-2024**వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజున **ఉ॥గం॥10-30ని॥**లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ వకీలు గారి ద్వారా కానీ హాజరై మీకు గల అక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేదీ : **26-09-2024.**

బి. రమేష్, వాది తరపు న్యాయవాదులు
సెల్ నెం: 90008 40043.

CRANE INFRASTRUCTURE LTD.,

CIN No : L45209AP2008PLCO59135
D.No 25-18-54, Opp: Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, Guntur -522004.
✆ 0863-2223311 e-mail ID : craneinfrastructureltd@gmail.com Website: www.cranegroup.in

NOTICE OF 16th ANNUAL GENERAL MEETING, CUT OFF DATE, AND E-VOTING INFORMATION

Notice is hereby given that the 16th Annual General Meeting (AGM) of Crane Infrastructure Limited 'and (the "Company") will be held on Friday, 27th September, 2024 at 12.30 P.M. (IST) through Video Conferencing ("VC") I Other Audio Visual Means ("OAVM"), in compliance with the applicable provisions of the Companies Act,2013 read with General Circular numbers 20/2020 , 14/2020, 17/2020 and continuation circular 02/2021 issued on 13-01-2021. and circulars issued in may 2022 by the Ministry of Corporate Affairs (MCA) and Circular number SEBI/HOICFD/CMD1/CIR/P/2020/79 issued by the Securities and Exchange Board of India (SEBI) also extension circulars on May 2022, SEBI Circular No. SEBI/HO/CFD/PoD-2/P/ CIR/2023/4 dated January 5, 2023 issued by SEBI ("Circulars"). (hereinafter collectively referred to as "Circulars") without the physical presence of members at a common venue, to transact the business as set forth in the Notice of the AGM.

In compliance with the above Circulars, electronic copies of the Notice of the AGM (along with instructions for e-voting and participation in AGM through VC/OAVM) and web-link for accessing the Annual Report 2023-24 have been sent/ dispatched through email to all the members, whose email IDs are registered with the Company/ Depository Participant(s) . The Notice of AGM and Annual Report are also available on available on the website of the Company at **https://craneinfrastructure.com** and websites at **www.bseindia.com** respectively.

Pursuant to provision of Section 108 of the Companies Act,2013 read with Rule 20 of the Companies Act (Management and Administration) Rules,2014, as amended, and Regulation 44 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 and to ensure wider participation, an e-voting facility through Big Share services Private Limited , has been made available to the members.

The manner in which the members who are holding shares in physical form or who have not registered their email addresses with the company can cast their vote through remote e-voting or through the e-voting system during the meeting; Members holding shares either in physical form or dematerialized form, as on cut-off date i.e. 20th September 2024 may cast their votes electronically on the business as set forth in the Notice of AGM through the electronic voting system of CDSL at https://ivote.bigshareonline.com.('remote e-voting'). Members are hereby informed that:

i) The business as set forth in the Notice of the AGM may be transacted through
ii) The remote e-voting shall commence on 24th September2024, at (9.00 a.m. - IST) and will end on, 26th September, 2024 (5.00 p.m. - IST);
iii) Remote e-voting module will be disabled after 5:00 p.m. on 26th September , 2024;
iv) Any person, who acquires shares of the Company and becomes a member post-dispatch of the Notice of the AGM and holds shares as on the cut-off date i.e. 30th August, 2024, may obtain the login ID and password by sending request to ivote@bigshareonline.com.
v) Members may note that:

(a) Remote e-voting module is disabled on **https://ivote.bigshareonline.com** at 5:00 p.m. on 26th September , 2024 and once the votes are cast by the member, the member shall not be allowed to change it subsequently ;
(b) The facility for voting will also be made available during the AGM, and those members present in the AGM through VC/OAVM mode (but who have not cast their vote on the resolutions through remote e -voting) and are otherwise not barred from doing so, shall be eligible to vote through the e-voting system at the AGM; by following the following procedure.

Members may participate/ join in AGM through VC/OAVM by clicking the following link: **https://ivote.bigshareonline.com**, on the scheduled date and time mentioned in the notice, shareholders may cast their votes by using e voting system provided by the Company on resolutions set out in the notice up on mentioning their details i.e. Name,PAN and no.of shares held at the e voting page provided by the Company.

ii. As per the MCA circulars on conducting of AGM through VC/OAVM the voting at AGM may be conducted through poll by using e voting system provided by the Company or show of hands. If the voting at AGM through VC/OAVM conducted by way of show of hands as may be decided by the Chairman the each shareholder can cast one vote irrespective of their shareholding.

(c) Members who have cast their votes through remote e-voting may attend the AGM through VC/OAVM but shall not be entitled to cast their vote again kindly refer the AGM notice for detailed instructions for remote e-voting and e-voting at AGM.
(d) Only persons whose name is recorded in the register of members or in the register of beneficial owners maintained by the depositories as on the cut-off date shall be entitled to avail the facility of remote e-voting or e-voting at the AGM.

All the shareholders are requested to update their information related to E-mail ID, so that, After successful submission on of the Email ID, Big share services P.v.t Ltd will Email a copy of the Notice of AGM along with the Remote e-voting User ID and Password to the concerned Shareholder.

The Company has appointed K.Srinivasa Rao & Nagaraju Associates., Vijayawada, and Company Secretaries, to act as the Scrutinizer to scrutinize the e-voting process in a fair and transparent manner.

Pursuantto Regulation 42 of SEBI (LODR) Regulations 2015 and Section 91 of the Company's Act, 2013 and the applicable Rules there under, the Register of Members and Share Transfer books of the equity shares of the Company will remain closed from Saturday 21st September 2024 to, Friday 27th September 2024 (both days inclusive) for the purpose of AGM.

The members who require assistance to access the facility of e-voting and participate in the meeting through VC / OAVM may contact: M/S bigshare Services pvt Limited contact no: 040- 40144582

For Crane Infrastructure Limited,
Sd/- CS Nehal Vyas
(Company Secretary & Compliance Officer)

Place : Guntur
Date : 05-09-2024

VIRAT CRANE INDUSTRIES LTD.,

CIN No : L74999AP1992PLC014392
D.No 25-18-54, Opp: Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, Guntur -522004.
✆ 0863-2223311 e-mail id : viratcraneindustriesltd@gmail.com Website : www.cranegroup.in

NOTICE OF 32nd ANNUAL GENERAL MEETING, CUT OFF DATE, AND E-VOTING INFORMATION

Notice is hereby given that the 32nd Annual General Meeting (AGM) of Virat Crane Industries Limited 'and (the "Company") will be held on Friday, 27th September, 2024 at 11.15 A.M. (IST) through Video Conferencing ("VC")/ Other Audio Visual Means ("OAVM"), in compliance with the applicable provisions of the Companies Act,2013 read with General Circular numbers 20/2020 , 14/2020, 17/2020 and continuation circular 02/2021 issued on 13-01-2021. and circulars issued in may 2022 by the Ministry of Corporate Affairs (MCA) and Circular number SEBI/HOICFD/CMD1/CIR/P/2020/79 issued by the Securities and Exchange Board of India (SEBI) also extension circulars on May 2022, SEBI Circular No. SEBI/HO/CFD/PoD-2/P/ CIR/2023/4 dated January 5, 2023 issued by SEBI ("Circulars"). (Herein after collectively referred to as "Circulars"), without the physical presence of members at a common venue, to transact the business as set forth in the Notice of the AGM.

In compliance with the above Circulars, electronic copies of the Notice of the AGM (along with instructions for e-voting and participation in AGM through VC/OAVM) and web-link for accessing the Annual Report 2023-24 have been sent/ dispatched through email to all the members, whose email IDs are registered with the Company/ Depository Participant(s) . The Notice of AGM and Annual Report are also available on available on the website of the Company at **https://viratcraneindustries.com** and websites at **www.bseindia.com** respectively.

Pursuant to provision of Section 108 of the Companies Act,2013 read with Rule 20 of the Companies Act (Management and Administration) Rules,2014, as amended, and Regulation 44 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 and to ensure wider participation, an e-voting facility through Big Share services Private Limited , has been made available to the members.

The manner in which the members who are holding shares in physical form or who have not registered their email addresses with the company can cast their vote through remote e-voting or through the e-voting system during the meeting; Members holding shares either in physical form or dematerialized form, as on cut-off date i.e. 20th September 2024 may cast their votes electronically on the business as set forth in the Notice of AGM through the electronic voting system of CDSL at https://ivote.bigshareonline.com.('remote e-voting'). Members are hereby informed that:

i) The business as set forth in the Notice of the AGM may be transacted through
ii) The remote e-voting shall commence on 24th September2024 , at (9.00 a.m. - IST) and will end on , 26th September , 2024 (5.00 p.m. - IST);
iii) Remote e-voting module will be disabled after 5:00 p.m. on 26th September , 2024;
iv) Any person, who acquires shares of the Company and becomes a member post-dispatch of the Notice of the AGM and holds shares as on the cut-off date i.e. 30th August, 2024, may obtain the login ID and password by sending request to ivote@bigshareonline.com.
v) Members may note that:

(a) Remote e-voting module is disabled on **https://ivote.bigshareonline.com** at 5:00 p.m. on 26th September , 2024 and once the votes on are solution is cast by the member, the member shall not be allowed to change it subsequently ;
(b) The facility for voting will also be made available during the AGM, and those members present in the AGM through VC/OAVM mode (but who have not cast their vote on the resolutions through remote e -voting) and are otherwise not barred from doing so, shall be eligible to vote through the e-voting system at the AGM; by following the following procedure.

Members may participate/ join in AGM through VC/OAVM by clicking the following link: **https://ivote.bigshareonline.com,** on the scheduled date and time mentioned in the notice, shareholders may cast their votes by using e voting system provided by the Company on resolutions set out in the notice up on mentioning their details i.e. Name,PAN and no.of shares held at the e voting page provided by the Company.

ii. As per the MCA circulars on conducting of AGM through VC/OAVM the voting at AGM may conducted through poll by using e voting system provided by the Company or show of hands. If the voting at AGM through VC/OAVM conducted by way of show of hands as may be decided by the Chairman the each shareholder can cast one vote irrespective of their shareholding.

(c) Members who have cast their votes through remote e-voting may attend the AGM through VC/OAVM but shall not be entitled to cast their vote again kindly refer the AGM notice for detailed instructions for remote e-voting and e-voting at AGM.
(d) Only persons whose name is recorded in the register of members or in the register of beneficial owners maintained by the depositories as on the cut-off date shall be entitled to avail the facility of remote e-voting or e-voting at the AGM.

All the shareholders are requested to update their information related to E-mail ID, so that, after successful submission on of the Email ID, Big share services P.v.t Ltd will Email a copy of the Notice of AGM along with the Remote e-voting User ID and Password to the concerned Shareholder.

The Company has appointed K.Srinivasa Rao & Nagaraju Associates., Vijayawada, and Company Secretaries, to act as the Scrutinizer to scrutinize the e-voting process in a fair and transparent manner.

Pursuant to Regulation 42 of SEBI (LODR) Regulations 2015 and Section 91 of the Company' s Act, 2013 and the applicable Rules there under, the Register of Members and Share Transfer books of the equity shares of the Company will remain closed from Saturday21st September 2024 to , Friday 27th September 2024 (both days inclusive) for the purpose of AGM.

The members who require assistance to access the facility of e-voting and participate in the meeting through VC /OAVM may contact: M/S bigshare Services pvt Limited contact no: 040- 40144582

For Virat Crane Industries Limited,
Sd/- CS Adi Venkata Rama.R
(Company Secretary & Compliance Officer)

Place : Guntur
Date : 05-09-2024

వరద బాధితులకు బొమ్మిడాల ఫౌండేషన్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలలోని వరద బాధితుల సహాయార్థం బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ రూ.5 లక్షల చెక్కును బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి ఫౌండేషన్ ట్రస్టీ ప్రతిషా, సెక్రెటరీ ఊటుకూరి నాగేశ్వరరావులు అందించారు.

పులిహోర పొట్లాలు పంపిణీ

విశాలాంధ్ర-యడ్లపాడు: తాడేపల్లి వద్ద వరద బాధితులకు యడ్లపాడు మండలం తిమ్మాపురం, లింగరావుపాలెం గ్రామాలకు చెందిన టీడీపీ ఉడతా వెంకటరావు, ఎలికే రాఘవులు, నవీన్ తదితరులు బుధవారం దాదాపు 2 వేలమందికి పులిహోర, బిస్కెట్లు, తదితర ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. స్థానికంగా వండుకొని ఆటోలో వెళ్లి పంపిణీ చేశారు.

కాపు యువసేన అధ్యక్షునిగా దుర్గారావు

విశాలాంధ్ర-దాచేపల్లి: కాపు యువ సేన గురజాల నియోజక వర్గ అధ్యక్షునిగా దాచేపల్లికి చెందిన మందపాటి దుర్గారావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కర్ణా శ్రీనివాసరావు తనను నియమించినట్లు దుర్గారావు బుధవారం చెప్పారు. అదేవిధంగా కాపునాడు గురజాల నియోజక వర్గ అధ్యక్షునిగా గామాలపాడుకు చెందిన బండి అమరా నాగేశ్వరరావు నియమితులయ్యారు. జాతీయ అధ్యక్షుడు మల్లెల శివ నాగేశ్వరరావు తనను నియమించినట్లు బండి అమరా చెప్పారు.

లైమ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పల్నాడు జిల్లా పిడుగురాళ్ల లైమ్ అసోసియేషన్ నూతన కార్య వర్గ ఎన్నిక బుధవారం లైమ్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగింది. అధ్యక్షునిగా పిడుగురాళ్ల పట్టణానికి చెందిన కోట హరినారాయణ, సెక్రెటరీగా కొలిశెట్టి ఈశ్వరరావు ట్రెజరరీగా పచ్చిపులుసు పాపయ్య గుప్త, గౌరవ అధ్యక్షులుగా మల్లెల ఆదినారాయణ, పలుసూరి నాగేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీనివాసరావు, పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పాండురంగ శ్రీనివాసరావు, లెక్కల వెంకటేశ్వరరావు (ఎల్‌వీఆర్),కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలను ఎమ్మెల్యే పరిశీలన

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలంలోని కృష్ణానది బాధితుల పునరావాస కేంద్రాలను బుధవారం తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, పెమ్మసాని ఫౌండేషన్ పెమ్మసాని రవిశంకర్ పరిశీలించారు. వెంకటపాలెం, తాళాయపాలెం, ఉద్దండరాయునిపాలెం, హరిచంద్రపురం గ్రామాల్లో పర్యటించారు. సదుపాయాలు పూర్తిగా అందుతున్నాయా లేదా అని బాధితులను అడిగి తెలుసుకున్నారు. తుళ్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దనేకుల సుబ్బారావు, నాయకులు పులి చిన్న, జమ్ముల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలకు స్ఫూర్తి దాత హోచ్‌మెన్

విశాలాంధ్ర, తెనాలి : అక్టోబరు విప్లవంతో ప్రభావితుడై ఫ్రెంచ్ కమ్యూనిస్టు పార్టీ సంస్థాపక సభ్యులలో ఒకరై నాడు లేపారియా (బహిష్కృతుడు) పత్రిక స్థాపించి వలస పాలకుల దుశ్చర్యలను విమర్శించిన మహోన్నతుడు కామ్రేడ్ హోచ్‌మెన్ అని ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు పరుచూరి వెంకటేశ్వరరావు చెప్పారు. తెనాలి ఇస్కఫ్ కార్యాలయంలో ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కో-ఆపరేషన్ అండ్ ఫ్రెండ్‌షిప్ (ఇస్కఫ్) ఆధ్వర్యంలో తెనాలిలో బుధవారం జరిగిన హోచ్‌మెన్ 55వ వర్ధంతి సందర్భంగా మాట్లాడారు. సమావేశానికి ఇస్కఫ్ నాయకులు పి.నారాయణరావు అధ్యక్షత వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, వియత్నామ్ జాతీయ విముక్తి కోసం వియత్నామ్ విప్లవ యువజన సమాఖ్యను హోచ్‌మెన్ స్థాపించారని చెప్పారు. హోచ్‌మెన్ అంటే వియత్నామ్ భాషలో "విజ్ఞాని" అని అర్థం అని, ఆయన అసలు పేరు "ఎన్గుయెన్‌టాటాదాన్" అని చెప్పారు. 2వ ప్రపంచ యుద్ధానంతరం ఒకవైపు ఫ్రెంచ్ మరోవైపు జపాన్ సైనికులతో గెరిల్లా పోరాటం జరిపి విజయం సాధించారని చెప్పారు. 1955లో ఉత్తర దక్షిణ వియత్నాలుగా దేశ విభజన జరిగిందని, 1959లో 2వ సారి వియత్నామ్‌తో అమెరికా ప్రత్యక్షంగా యుద్ధానికి పాల్పడిందని, దానిలో విజయం సాధించి హోచ్‌మెన్ ఉత్తర వియత్నామ్‌లో సోషలిస్టు పాలనను స్థాపించి దక్షిణ వియత్నామ్ విముక్తి కోసం పోరాటాలు సాగించారన్నారు. ఆసియా ఖండంలో వలస విముక్తి పోరాటాలకు స్ఫూర్తిదాతగా పేరుపొందారని చెప్పారు. అమెరికా, దానికి సహాయం చేస్తున్న ఇతర దేశాల సైన్యాలను పారద్రోలి ఆ నగరాలను స్వాధీనం చేసుకున్న ఘనత హోచ్‌మెన్‌కు దక్కుతుందన్నారు. ఆ నగరాలకు హోచ్‌మెన్ నగరం అని నామకరణం చేశారని చెప్పారు. అలాంటి గొప్ప వ్యక్తికి ఇస్కఫ్ తరపున నివాళులు అర్పించారు. సభాప్రారంభంలో హోచ్‌మెన్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో అంబటి సీతారామయ్య, శ్రీకాంత్, రమణారావు, నాగేశ్వరరావు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పల్లపు ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్ పరిశీలన

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలో అన్ని వార్డులలో తెనాలి మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న బుధవారం విస్తృత పర్యటన చేపట్టారు. పట్టణంలోని అన్ని కాల్వలను పరిశీలించి నీటి పారుదలపై తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలు చేశారు. కొన్ని ప్రాంతాలలో మురుగు నీరు రోడ్లపై ప్రవహించడంలో పేరుకుపోయిన మురుగును తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రబలుతున్న విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సూచనలు కనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని, అవసరమైతే ఆరోగ్య అధికారుల సహకారం తీసుకోవాలని చెప్పారు. మున్సిపల్ కమిషర్ వెంట మున్సిపల్ శానిటరి అధికారులు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

బాధితులకు ఆహార పొట్లాలు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలలోని బాధితుల సహాయార్థం శ్రీ గురు కృష్ణ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా తూర్పు కాపు సంఘం సహకారంతో 2500 ఆహార పొట్లాలు పంపిణీ చేసే వాహనానికి గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్‌లు బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని, ఇటువంటి విపత్తుల సమయంలో శ్రీ గురు కృష్ణ ఛారిటబుల్ ట్రస్టు సభ్యులు, గుంటూరు జిల్లా తూర్పు కాపు సంఘం సభ్యులు తమ వంతుగా సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని, కార్యక్రమం అందరికీ ఆదర్శం కావాలని అన్నారు. శ్రీ గురు కృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొత్తకోటి ప్రసాద్, జనసేన నగర కార్యదర్శి కొత్తకోటి ప్రసాద్, ట్రస్ట్ సభ్యులు పార్థసారథి, ఆబోతుల రామారావు, వంజరపు దేవిప్రసాద్, వంజరపు రత్నకుమారి, రేజేటి శేఖర్, అనిల్ కుమార్, రమ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తుఫాను బాధితులను ఆదుకుందాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అస్నా తుఫాను కారణంగా నివాస గృహాలు కోల్పోయి తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్న బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్, యువ నారీ హెల్త్‌కేర్ చైర్మన్ డాక్టర్ షమ సుల్తానా పిలుపునిచ్చారు. తుఫాను బాధితులను ఆదుకునే నిమిత్తం పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని నంబూరు యానాది కాలనీలో హోప్‌విన్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నజీరుద్దీన్, హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ షమ సుల్తానల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, మందులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 170 మంది తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ గత ఐదు రోజులుగా తుఫాను ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితులకు తమకు చేతనైన సాయం అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హోప్‌విన్ హాస్పిటల్స్ డాక్టర్లు, మేనేజర్, సిబ్బంది ఉన్నారు.

పవర్ లిఫ్టర్లకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-మంగళగిరి : మాల్టా దేశంలో జరిగిన జూనియర్ వరల్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మంగళగిరికు చెందిన షేక్ సాదియా ఆల్మాస్ పాల్గొని బంగారు పతకం సాధించింది. ఇదే పోటీలలో తెనాలికి చెందిన ఎం.పాసున్ పాల్గొని ఆరవ స్థానంలో నిలిచింది. వీరిరువురు స్వదేశానికి బుధవారం తిరిగివచ్చారు. ఈ సందర్భంగా గన్నవరం విమా నాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. స్వాగతం పలికిన వారిలో గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసి యేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని, కోశాధికారి గుమ్మడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పి.భాస్కర్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎస్‌కే సుభాని, వలపర్ల శ్రీనాథ్ ఉన్నారు.

ఆపదలో స్పందించే వ్యక్తి పవన్ : ఆళ్ళ హరి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రజలు ఆపదలో ఉన్నారని తెలిస్తే పవన్ కల్యాణ్ అరక్షణం కూడా ఆగే మనిషి కాదని గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుందన్న అధికారుల సూచన మేరకే ఆయన పరామర్శకు వెళ్లలేదన్నారు.

శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన కమిటీ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-మాచర్ల: పాత మాచర్లలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి నూతన కార్యవర్గ ఎన్నిక, ప్రమాణస్వీకారం బుధవారం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా భవనాసి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా గోళ్ళ జనార్ధనరావు, కూనిశెట్టి చిన వెంకటేశ్వర్లు, గుండా వెంక మల్లిఖార్జునరావు, పోలూరి సత్యనారాయణ తుమ్మేపల్లి అంకేశ్వరరావు, రంగా జనార్ధనరావు, మారం సత్య నారాయణ, చంద్రశేఖరావు, ప్రధానకార్యదర్శిగా నన్నిధి హనుమంతరావు, కోశాధికారిగా మాశెట్టి వెంకట సైదారావు, సహాయ కార్యదర్శులుగా కొత్తమాసు చెన్నకేశవరావు, భవనారి రవితేజ, తిరివీధి వెంకట నాగేశ్వరావు, కొత్త శ్రీదేవి, వరికాల ధనలక్ష్మి, వేముల విజయ లక్ష్మి, మేడా వెంకట లక్ష్మి, చిన్ని ఆదిలక్ష్మి కమిటీ సభ్యులుగా ఉన్నారు. అలయ నూతన కమిటీని జర్నలిస్ట్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తి, మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు దృశ్యాలు వాలతో ఘనంగా అభినందించారు.

వీపీసౌత్ ఎస్ఐగా మహమ్మద్ షఫీ

విశాలాంధ్ర-విజయపురిసౌత్: విజయపురిసౌత్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా షేక్ మహమ్మద్ షఫీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మహమ్మద్ షఫీ క్రోసూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించారు. ఇప్పటి వరకు విజయపురిసౌత్ ఎస్ ఐ గా పనిచేసిన పట్టాభిరామయ్య బాపట్ల జిల్లా సంతమాగులూరు పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఎస్ఐ షఫీని ఏఎస్ఐలు సోమ్లా నాయక్, సోమయ్య, పోలీస్ సిబ్బంది అభినందించారు.

70 వాహనాల సీజ్

విశాలాంధ్ర-వినుకొండ: సరైన ధృవీకరణ పత్రాలు లేని వాహనాలు సీజ్ చేయటం జరుగుతుందని పట్టణ సిఐ శోభన్ బాబు అన్నారు. జిల్లా ఎస్.పి. ఆదేశాల మే రకు వినుకొండ పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పట్టణంలో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 70 వాహనాలు సీజ్ చేసారు.

సీఎం సహాయనిధికి ఎల్‌వీఆర్ క్లబ్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వరద బాధితుల సహాయ సహకారానికి ఎల్‌వీఆర్ అండ్ సన్స్ క్లబ్ అండ్ రీడింగ్ రూమ్ గుంటూరు తరపున ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25లక్షల చెక్కును ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి బుధవారం అందజేసినట్లు ఎల్‌వీఆర్ క్లబ్ కార్యదర్శి యాగంటి దుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పాలకవర్గ ప్రతినిధులు, గౌరవ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్, అధ్యక్షులు మైనేని బ్రహ్మేశ్వరరావు, ఉపాధ్యక్షులు వణుకూరి శ్రీనివాసరెడ్డి, సంయుక్త కార్యదర్శి కొండ్రగుంట శ్రీనివాసరావు, కోశాధికారి యేల్చూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అధికారులను సన్మానించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-దాచేపల్లి: పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా గుత్తి వెంకట్రావు, నగర పంచాయతీ కమిషనర్‌గా ఎంవీ అప్పారావు తాజాగా విధుల్లో చేరిన విషయం విదితమే. దాంతో సీపీఐ నాయకులు బుధవారం వారిద్దరినీ వేర్వే రుగా కలిసి ఘనంగా సన్మానించారు. వారిలో మంద పాటి రమణారెడ్డి, కొమెర వెంకట్రావు, వేముల వెంకటరెడ్డి, బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, ప్రత్తిపాటి వెంకట నాగరాజు, యడ్ల భాస్కర్ ఉన్నారు.

మానవత్వం చాటుకున్న పరాశక్తి సిమెంట్ యాజమాన్యం

విశాలాంధ్ర-రెంటచింతల: విజయవాడ వరద బాధితుల సహాయార్థం ధాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపు నివ్వడంలో పరాశక్తి సిమెంట్ యాజమాన్యం తక్షణమే స్పందించింది. ఈ మేరకు బుధవారం వివిధ వాహనాల్లో సరుకులను తీసుకెళ్లి గుంటూరు-కలెక్టరేట్ రెవెన్యూ అధికారి వినాయకానికి అందచేశారు. తహశీల్దార్ కరుణకుమార్, ఫ్యాక్టరీ ఉన్నతోద్యోగి కీసర వేణుగోపాలరెడ్డిలు 4వేల వాటర్ బాటిళ్లు, 5 వేల బిస్కట్ ప్యాకెట్లు, 100 దుప్పట్లను అందించారు.

వరద విపత్తు పేషంట్స్‌కు జీజీహెచ్‌లో ప్రత్యేక వార్డు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వరద విపత్తు పేషెంట్స్‌కు గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసుపత్రిలో అత్యవసర ఆరోగ్య సేవలను అందించేందుకు ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసినట్టు జీజీహెచ్ ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధీర్ బాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసుపత్రిలో 20 పడకలతో ప్రత్యేక వార్డును అత్యవసరంగా అందుబాటులో ఉంచామన్నారు. రోగులకు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వెంటనే ఈ వార్డుకు తరలించి వైద్య సేవలు అందిస్తామని, ఆరోగ్య సమస్యలు తలెత్తి నప్పుడు వెంటనే ఆసుపత్రికి రావాలని సూచించారు.

టిడ్కో గృహాలను చుట్టుముట్టిన నీరు

విశాలాంధ్ర-తుళ్లూరు: అమరావతి రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం మందడం గ్రామంలోని టిడ్కో గృహాల్లోకి వరద నీరు చుట్టి ముట్టింది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే నీరు పోయే మార్గాన్ని చూడాలని టిడ్కో గృహాల వాసులు కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా బ్లీచింగ్ చల్లి శుభ్రపరచాలని అధికారులను కోరారు.

పీజీ అడ్మిషన్ల సీట్లు కేటాయింపు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సైన్సు, ఆర్ట్స్ కళాశాలల్లో ఆయా విభాగాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల సీట్లను ఉన్నత విద్యా మండలి కేటాయించింది. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్ల భర్తీకి నిర్వహించిన ఏపీ పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2024 ద్వారా ఈ సీట్లు భర్తీ జరిగింది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ ప్రవేశాలను చేపట్టారు. అయితే సీట్లు పొందిన విద్యార్థులకు ఈ నెల 10వ తేదీ వరకు ఆయా విభాగాల్లో చేరేందుకు పీజీ సెట్ కన్వీనర్ అవకాశం కల్పించారు. డాక్టర్ పి.బ్రహ్మాజీరావు కళాశాలలో సీట్ల భర్తీ సంతృప్తికరంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి : గత వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణానది ఉప్పొంగి వరద ఉధృతంగా ప్రవహించడంతో పెద్దవడ్లపూడి, చిన్నవడ్లపూడి పొలాలు పూర్తిగా నీట మునిగాయని సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. బుధవారం సీపీఐ నాయకులు రైతు సంఘం నాయకులతో కలిసి పెద వడ్లపూడి, చిన్న వడ్లపూడి ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామల్లోని రైతులు, కౌలు రైతులను కలుసుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ కృష్ణానది వరద ఉధృతంగా ప్రవహించడంతో పెద్దవడ్లపూడి, చిన్న వడ్లపూడి గ్రామల పొలాల రైతులు పంట పూర్తిగా నష్టపోయారని అన్నారు. రైతులు తమ గోడును సీపీఐ నాయకులు, రైతు సంఘం నాయకుల ముందు విన్న వించుకున్నారు. ప్రధాన పంటలైన పసుపు, అరటి, కంద, మినుము, వంగతోట, క్యాలీఫ్లవర్, దొండ పందిళ్లు వంటి పంటలు నీటిపా లయ్యాయని అన్నారు. ముఖ్యంగా కాలవల్లో నీటిపారుదల లేక ఇలా పంట పొలాల్లోకి నీరు వచ్చి వర్షాలు వచ్చినప్పుడు రైతులు నష్టపోతున్నారని అన్నారు. పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి, నష్టపరిహారం అంచనా వేసి, రైతులకు పరిహారం ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి నియోజవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. నియోజకవర్గంలో వేలాది ఎకరాలు నీట మునిగాయని, వర్షాలు ఆగి నాలుగు రోజులు కావస్తున్నా పొలాల్లో నీరు అలానే ఉండిపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టాన్ని చవిచూస్తున్నారని ఆవేదన చెందారు. దీనికి కారణం కాలవల్లో పూడిక తీయకపోవడమేనని అన్నారు. అధికారులు స్పందించి తక్షణమే నీరు పోయే మార్గం చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, రైతు సంఘం నాయకులు జవ్వాది సాంబశివరావు, పొదిలి మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

విపత్తుతో ప్రజలుకు తీవ్ర ఇబ్బందులు

ఎమ్మెల్యే సుజనా చౌదరి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రకృతి విపత్తుతో రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. ఈ ప్రకృతి విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించడానికి కేంద్రంలో నాలుగు విభాగాల సభ్యులు సమీక్ష నిర్వహించి తగు నిర్ణయం తీసుకుంటారని ఆయన తెలిపారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా సభ్యత్వ ప్రముఖ్ పాలపాటి రవికుమార్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర అధ్యక్షతన బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సుజనా చౌదరి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమకు చేతనైనంత వరకు వరద బాధిత ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నామని చెప్పారు. సంస్థాగత సభ్యత్వ నమోదులో మహిళలు, యువతను ఎక్కువ సంఖ్యలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్, భీమినేని చంద్రశేఖర్, ఈదర శ్రీనివాసరెడ్డి, చరక కుమార్ గౌడ్, జగ్గారపు శ్రీనివాసరావు, పద్మనాభం, మంత్రి సుగుణ, దానబోయిన శివయ్య, ఏలూరి లక్ష్మి, మేరీ సరోజినీ, తుల్లిమిల్లి రామకృష్ణ, నడ్డి నాగమల్లీశ్వరి యాదవ్, తుల్లిమిల్లి శ్రీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అస్నా తుఫాను వరదల వలన అంటువ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన సంస్థ కార్యాదర్శి కొండా శివరామిరెడ్డి కోరారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'వానలు, వరదలతో అతలాకుతల మవుతున్న రాష్ట్రం-ప్రజలు-ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం'అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ మునిగిపోయిన ఇళ్లు, కట్టుబట్టలతో మిగిలిన ప్రజలు, చెరువులను తలపిస్తున్న పంట పొలాలు, దారులన్నీ ఏరుల్లాగా మారి ఉండటం లాంటి పరిస్థితులు హృదయ విధారకంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. న్యాయవాది అవధానుల హరి మాట్లాడుతూ కాలం చెల్లిన డ్రైనేజీ వ్యవస్థలకు తోడు జనవసరుల ఆక్రమణల కారణంగా కొద్దిపాటి వానలకే పట్టణాలు మునుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. వరద బాధితులకు ఎన్జీఓలు, ప్రైవేట్ సంస్థలు ఉదారంగా సాయపడాలని కోరారు. ఈ సమావేశంలో రవిబాబు, సీహెచ్.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు బాసటగా శరణాగతి గోష్ఠి



విశాలాంధ్ర-తెనాలి : చిన్న జీయర్ స్వామి సంకల్పంతో తెనాలి శరణాగతి గోష్ఠి వ్యవస్థాపకులు నరేంద్ర రామానుజ స్వామి పర్యవేక్షణలో కృష్ణా పరీవాహక వరద బాధితులకు అన్నప్రసాదం బుధవారం పంపిణీ చేశారు. వరద ముంపునకు గురైన కొల్లిపర మండలం తూములూరు, అన్నవరపు లంక, కొల్లూరు మండలం ఈపూరు లంక గ్రామ ప్రాంతాల ప్రజలకు ఉదయం మరియు సాయంత్రం 5 వేల మందికి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. తన్నీరు సీతారామయ్య, విష్ణుమొలకల వాలేశ్వరరావు, మంగమూరి సురేంద్ర, బండారు వాసుబాబు, ఈదర కోటేశ్వరరావు, పూషడపు శివనాగ మల్లేశ్వరరావు, బర్మా రామకోటేశ్వరరావు, తన్నీరు శివశంకర్, చుక్కా భాను ప్రసాద్, నాగినేని సురేష్ పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గుంటూరు :వరద బాధితుల సహాయార్థం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అన్నారు. బుధవారం నరేడ్కో గుంటూరు జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి కలెక్టర్‌కు రూ.10 లక్షల విరాళం చెక్కును, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సీతారామయ్య రూ.10 వేలు విరాళం అందించారు.

టీడీపీ నేతలపై దాడి కేసులో 9 మంది అరెస్ట్

విశాలాంధ్ర-మాచర్ల: గత సంవత్సరం టిడిపి నేతల పై దాడికి పాల్పడిన కేసులో 9 మందిని అరెస్టు చేసినట్లు టౌన్ సిఐ ప్రభాకర్ రావు తెలిపారు. బుధవారం సిఐ ప్రభాకర్ రావు మాట్లాడుతూ పట్టణంలోని పాత మాచర్ల జండా చెట్టు ప్రాంతంలో గతేడాది మార్చిలో టీడీపీ నాయకులపై వైసీపీ వర్గానికి చెందిన 19 మంది దాడికి పాల్పడినట్లు తెలిపారు. ఈ కేసులో 10మంది నింది తులు పరారీలో ఉండగా 9 మందిని అరెస్టు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పోషకాహార మాసోత్సవాల ర్యాలీ

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలోని పుచ్చనూతల సచివాలయ పరిధిలో గల రవ్వవరం గ్రామంలో బుధవారం పోషకాహార మాసో ఉత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు వినుకొండ సిడిపిఓ ఎం అనురాధ ఆధ్వర్యంలో పోషకాహార మాస ఉత్సవాల ర్యాలీ కార్యక్రమానికి నూజెండ్ల సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విన్యాసమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గల్లా కృష్ణారావు పాల్గొని పోషక ఆహార విలువలు గురించి గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించారు. రవ్వవరం సచివాలయం సిహెచ్ఓ తిరుపతమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీరాజ్యం, నాగవల్లి, లలిత కుమారి, సుబ్బమాంబ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

బాధితులకు పెమ్మసాని ఫౌండేషన్ చేయూత

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వరద బాధితులకు పెమ్మసాని ఫౌండేషన్ చేయూతనిస్తోంది. ఇళ్లు నీట మునిగి పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్న వారికి మేమున్నామనే భరోసా ఇస్తోంది. పెమ్మసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెమ్మసాని రవిశంకర్ స్థానిక ఎమ్మెల్యే తాడికొండ శ్రావణ్ కుమార్‌తో కలిసి తాడికొండ నియోజకవర్గంలో రెండు వేల మందికి రగ్గులు బుధవారం పంపిణీ చేశారు. తొలుత వెంకటపాలెం ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్ పునరావాస కేంద్రానికి చేరుకున్న రవిశంకర్ అక్కడ వరద బాధితులతో మాట్లాడారు. వరద బాధితుల సహాయార్థం పెద పరిమికి చెందిన టీడీపీ నేత కాపూరి దాసు రూ.50 వేలు చెక్కు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు మండల పార్టీ ప్రెసిడెంట్ తనెకుల వెంకట సుబ్బారావు, పార్టీ సీనియర్ నేతలు బెల్లంకొండ నరసింహారావు, బెజవాడ రమేష్‌తో పాటు స్థానిక మండల, గ్రామ స్థాయి టిడిపి నేతలు కూడా పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు ప్రభుత్వం ఆదుకుంటుంది : కలెక్టర్

విశాలాంధ్ర-పెదకాకాని: వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ప్రజాలెవరు అధైర్య పడవద్దని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ పేర్కొన్నారు. బుధవారం పెదకాకాని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ నాగలక్ష్మీ సందర్శించారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్ట అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎంపీడీవో మల్లేశ్వర రావు, తహశీల్దార్ కృష్ణకాంత్, విలేజ్ సెక్రెటరీ రాజారావు, పీహెచ్‌సీ డాక్టర్ రామాంజనేయ రెడ్డి, మురలి పాల్గొన్నారు.